RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 19 పేజీలు: 08 గురువారం 03 జులై 2025

## రెండేళ్లలో రెండు లక్షల మంది ఏఐ నిపుణులు.




ప్రజా గొంతుక డెస్క్ రెండేళ్లలో రెండు లక్షల మంది తెలంగాణ యువతను అత్యుత్తమ ఏఐ రంగ నిపుణులుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలోనే ఏఐ యూనివర్సిటీని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.ప్రస్తుతం ఏఐ అంటే కేవలం ఎమర్జింగ్ టెక్నాలజీ మాత్రమే కాదు. మానవ జీవితాలను ప్రభావితం చేసే శక్తి. కొత్తగా ఎన్నో అవకాశాలు సృష్టించింది. ఈ మార్పును అందిపుచ్చుకుని తెలంగాణను గ్లోబల్ క్యాపిటల్ ఆఫ్ ఏఐగా తీర్చి దిద్దేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఆ దిశగా ఇప్పటికే తెలంగాణ ఏఐ స్ట్రాటజీ %d% రోడ్ మ్యాప్ ను రూపొందించుకుని ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది" అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## నాకు ఇంకో దారి లేదు



ప్రజా గొంతుక డెస్క్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ..' ఆయన(సీఎం)కు అండగా ఉండటం తప్ప నాకు ఇంకో ఆప్షన్ లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. అధిష్ఠానం ఏం చెబితే అది చేయాలి" అని మాట్లాడారు.

## ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం



ప్రజా గొంతుక డెస్క్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన వచ్చిందని, పేదలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

## 14న రేషన్ కార్డుల పంపిణీ




ప్రజా గొంతుక డెస్క్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 14న కొత్త రేషన్‌కార్డుల పంపిణీని ప్రారంభిస్తారని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై వృద్ధులు, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి, నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ ఈ విషయం వెల్లడించారు. 14న సాయంత్రం 6 గంటలకు తిరుమలగిరిలో నిర్వహించే బహిరంగ సభలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉంటుందన్నారు.



## ఈ నెలంతా వానలే!

ప్రజా గొంతుక డెస్క్ గత నెలలో వర్షాభావ పరిస్థితులు చోటు చేసుకోగా, ఈ నెలలో మాత్రం పరిస్థితులు ఆశాజనకంగా ఉండనున్నాయి. నైరుతి రుతుపవనాల కదలికలు చురుకుగా ఉండటంతో ప్రస్తుతం వానలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. జూలై నెలలో వర్షాలు సాధారణం కంటే అధికంగా కురిసే అవకాశమున్నట్టు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ఈ మేరకు జూలై నెల వర్షాల అంచనాలను బుధవారం విడుదల చేసింది.

## సిబిల్ స్కోర్‌పై ఆర్బీఐ సంచలన నిర్ణయం




ప్రజా గొంతుక డెస్క్ గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు లేదా ఆటో రుణాలు తీసుకునే వారికి రిజర్వ్ బ్యాంక్ చాలా అనుకూలమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కంపెనీలు 15 రోజులకు ఒకసారి అప్‌డేట్ చేసే సిబిల్ స్కోర్ సమాచారాన్ని ఇప్పుడు రియల్ టైమ్‌లో ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బిఐ తన ఇటీవలి ఉత్తర్వులో పేర్కొందిట్రాన్స్‌యూనియన్ సిబిల్ వంటి క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు (సిఐసిలు) పక్షం రోజులకు ఒకసారి (15 రోజులు) కాకుండా నిజ సమయంలో డేటాను అందించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) డిప్యూటీ గవర్నర్ కోరారు. సిఐబిల్ ద్వారా డేటాను వేగంగా పంపడం వల్ల అందరికీ వ్యవస్థపై నమ్మకం, సామర్థ్యం, పారదర్శకత పెరుగుతుందని మంగళవారం జరిగిన సిఐబిల్ కార్యక్రమంలో ఆయన అన్నారు. ఆర్‌బిఐ బుధవారం తన వెబ్‌సైట్‌లో ఈ చిరునామాను విడుదల చేసింది. ఇది రుణం తీసుకునేవారికి సహాయపడుతుందని భావిస్తున్నారు.

## మేడారం మహా జాతర తేదీలు ఖరారు..



ప్రజా గొంతుక డెస్క్ 2026 జనవరి 28 బుధవారం సాయంత్రం 6 గంటలకు సారలమ్మ అమ్మవారు గద్దెకు విచ్చేసి, గోవింద రాజు, పగిడిద్ద రాజులు గద్దెలకు చేరుకుంటారు. 2026 జనవరి 29 గురువారం సాయంత్రం 6 గంటలకు సమ్మక్క అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. 2026 జనవరి 30 శుక్రవారం భక్తులు తమ మొక్కుబడులను సమర్పించుకునే ప్రత్యేక దినంగా ఉంటుంది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 03 జులై 2025

# జూన్ నెలలో ఉత్పత్తి లక్ష్యాల అధిగమనం,
## వీకే ఓసి పనుల ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ జులై 2 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




కొత్తగూడెం ఏరియా బొగ్గు ఉత్పత్తిలో తన లక్ష్యాలను అధిగమించి అద్భుతమైన పనితీరును కనబరిచింది. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (జి.ఎం.) ఎం. షాలేం రాజు విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఉత్పత్తి మరియు రవాణాలో అగ్రగామి2025-26 ఆర్థిక సంవత్సరంలో జూన్ నెలకు నిర్దేశించిన 11.27 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి బదులుగా, కొత్తగూడెం ఏరియా 12.23 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 109% లక్ష్యాన్ని సాధించింది. అలాగే, ఏప్రిల్ నుండి జూన్ వరకు (2025-26 ఆర్థిక సంవత్సరం) 37.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 38.29 లక్షల టన్నుల ఉత్పత్తితో 102% లక్ష్యాన్ని చేరుకుంది.బొగ్గు రవాణా విషయానికొస్తే, జూన్ నెలలో రోడ్డు మరియు రైలు మార్గాల ద్వారా 13.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగింది. ఏప్రిల్ నుండి జూన్ వరకు మొత్తం 41.94 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినట్లు జి.ఎం. తెలిపారు.నూతన ప్రాజెక్ట్ మరియు కారుణ్య నియామకాలుకొత్తగా అనుమతులు పొందిన వీకే ఓసి ప్రాజెక్ట్ పనులు అతి త్వరలో ప్రారంభించనున్నట్లు ఎం. షాలేం రాజు ప్రకటించారు. ఇది ఏరియా అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్మికుల సంక్షేమంపై దృష్టి సారిస్తూ, కొత్తగూడెం ఏరియా ఇప్పటివరకు 668 మంది వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగ అవకాశాలు కల్పించింది. 72 మందికి ఉద్యోగానికి బదులుగా ఏకమొత్తం చెల్లించగా, ఒకరికి నెలవారీ భృతి మంజూరు చేశారు.గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో రూ. 10 లక్షల వరకు గృహ రుణంపై వడ్డీ రాయితీ పథకంలో, కొత్తగూడెం ఏరియా 315 దరఖాస్తులకు గాను 60 మందికి ఇంటి రుణంపై వడ్డీని అందించింది. మిగిలిన 255 మంది దరఖాస్తుదారులు సరైన పత్రాలు సమర్పించినట్లయితే వారికి కూడా త్వరలో మంజూరు పత్రాలు అందజేస్తామని జి.ఎం. షాలేం రాజు హామీ ఇచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో జి.ఎం.తో పాటు ఎస్.ఓ. టు జి.ఎం. జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హేన సుమలత, డి.జి.ఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డి.జి.ఎం (ఐ.ఈ) ఎన్. యోహాన్, ప్రాజెక్టు ఆఫీసర్ జి.కే.ఓసి ఎం. శ్రీ రమేష్, డిజిఎం (ఈ%ఇ%ఎం) టి. శ్రీకాంత్, డివై పి.ఎం. హరీష్ గోవర్ధన, సింగరేణి సేవ సమితి కో-ఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.




# రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాలకు
## బస్సు సౌకర్యం కల్పించండి

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బస్ డిపో మేనేజర్ కి వినతి పత్రం
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

రామకృష్ణాపూర్ బుధవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యం లో రామకృష్ణ పూర్ నుండి మంచిర్యాల కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మంచిర్యాల డిపో మేనేజర్ శ్రీనివాస్ కీ వినతి పత్రం అందించినారు దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ వారం రోజుల్లో బస్ సౌకర్యం కల్పిస్తాం అని హామీ ఇచ్చినారు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇప్పకాయల లింగయ్య ,మిట్ట పెల్లి శ్రీనివాస్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి ఫౌల్, నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య ,మామిడి గోపీ, వనం సత్యనారాయణ ఎగుడు మొండి మారపెల్లి రవి పోలవేన చందర్ సిరికొండ రాయమల్లు తదితరులు పాల్గోన్నారు.

# జులై 9న దేశవ్యాప్త సమ్మె
## జయప్రదం చేయండి

అఖిలపక్ష పార్టీల నాయకులు ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



స్థానిక బోడెపూడి భవన్ నందు ఈరోజు సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిలపక్ష పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్మికుల రైతుల వ్యవసాయ కూలీల పేద ప్రజల డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న సమ్మెను ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల రమణ గుప్తా సిపిఎం నాయకులు శీలం నరసింహారావు సిపిఐ నాయకులు మందరపు రాణి టిడిపి నాయకులు మల్లాది హనుమంతరావు అఖిలపక్ష పార్టీల వైపు నుండి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మిక సంఘ లు రైతు సంఘం లు వ్యవసాయ కూలీ సంఘం లు నాయకులు రాజకీయ పార్టీ నాయకులు మందా సైదులు మార్నీడు పుల్లయ్య ఓట్ల కొండలరావు షేక్ రహీం పడకండి మురళి పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అన్నవరపు సత్యనారాయణ తేలప్రోలు రాధాకృష్ణ బండారు నరసింహారావు చెరుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నిర్ణయాలుఈనెల ఏడో తేదీన 200 మోటార్ సైకిల్ తో సమ్మె జయప్రదం కోరుతూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించాలని. జులై 9వ తేదీన భారీ ప్రదర్శన కార్మికులతో నిర్వహించాలని బందు జయప్రదం చేయాలని నిర్ణయించడం జరిగింది.

# అర్హులైన పేదలందరికీ ఇందిర
## ఇండ్లను మంజూరు చేయాలి

సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు ఎందరమైన మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ మాసులైన్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సీ వై పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం వైరాలో విక్రమ్ భవనంలో పార్టీ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరై సీ వై పుల్లయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను భైరవేకారులకు అధికార పార్టీ కార్యకర్తలకు కట్టబెడుతున్నారని నిరుపేదలను విస్మరిస్తున్నారని ఇది అన్యాయమైన చర్యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల జాగా లేని వారికి స్థలం చూపించి ఇల్లు కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. జులై 16వ తేదీన ఇల్లందులో జరిగే రాయల చంద్రశేఖర్ ఎల్లన్న యాదన్నల స్తూ పావిష్కరణ, పుస్తకావిష్కరణ ప్రజా ప్రదర్శన బహిరంగ సభలను జయప్రదం చేయాలని వైరా డివిజన్ నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలనిఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు ఎలదండి బాబు పాశం అప్పారావు,తడకమళ్ల సీతారాములు మేడికొండలరావు, కంకణాల పెద్ద వెంకటీ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీమల్లన్ననుమర్యాదపూర్వకం
## గా కలిసిన బీసీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ, తంగడపల్లి కి చెందిన గట్టు మొగలయ్య ముదిరాజ్, తంగడపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గట్టు వెంకటేష్ ముదిరాజ్ ల అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తెలంగాణ బిసి పోలిటికల్ జె.ఏ సి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి,మల్లన్న చేపడుతున్న బిసి ఉద్యమాన్ని కి సంపూర్ణ మద్ధతు తెలియజేశారు.బీసీల కొరకు ఉద్యమిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లనను బొకే,శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడతూ రాబోయే 2028 సార్వత్రిక ఎన్నికల్లో బిసి ముఖ్యమంత్రి అవడం ఖాయం అని ఆయన అన్నారు.మన బిసి ప్రభుత్వం రాగానే బిసి ప్రజలకు 2 ఎకరాల భూమి ని పంపిణి చేస్తామని అన్నారు.అదే విధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లు అంతా కలిసి కట్టుగా పోరాడి మన బిసిల అధికార కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో బిసి పోలిటికల్ జె.ఏ.సి సమన్వయకర్త బందారపు నర్సయ్య గౌడ్ బొల్లమోని శంకరయ్య ముదిరాజ,సిలివేరు వెంకటేష్ శాలివాహన జెట్ట ముత్యాలు కురుమ గట్టు లింగస్వామి నక్క శివకుమార ముదిరాజ్ అన్నమోని వెంకటేష్ ముదిరాజ్ బొల్లమోని స్వామి కందుల పరమేష్ ముదిరాజ్ బొల్లమోని సంపత్ కుమార్ ముదిరాజ్ రాచకొండ పురుషోత్తం చారి నక్క నాగరాజు ముదిరాజ్ పగిళ్ల మల్లేష్ రజక మరియు ముదిరాజ్ ,ఇతర బిసి కులాల నాయకులు పాల్గొన్నారు .



# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో సైబర్
## నేరాలపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో మధిర ఏ ఎస్ ఐ లచ్చు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ను స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బి. అంజన బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో ఏ ఎస్ ఐ లచ్చు విద్యార్థులకు ఆన్లైన్ మోసాలు సోషల్ మీడియాలో జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచార గోప్యత ఫిషింగ్, మాల్వేర్ దాడులు వంటి అంశాలపై అవగాహన కల్పించడమే కాక సైబర్ నేరగాళ్లు ఉపయోగించే పద్ధతులు, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం, బలమైన పాస్వర్డ్లను ఉపయోగించడం వంటి వాటిపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి ఎహె. చందు, బి శ్రీనివాస రావు మరియు పోలీస్ బృందం, విద్యార్థినీ విద్యార్థులు హాజరై, తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ సైబర్ భద్రతపై విలువైన సమాచారాన్ని పొందారు. సదస్సు అనంతరం, అంజన బాబు మాట్లాడుతూ ఈ ఇలాంటి సదస్సు వలన విద్యార్థుల అవగాహన కల్పించిన పోలీసు శాఖ వారికి అభినందనలు తెలిపారు.

# పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని
## మర్యాదపూర్వకంగా కలిసిన
## డి ఎం హెచ్ ఓ డాక్టర్ లలిత

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

వికారాబాద్ జిల్లా నూతన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డి ఎం హెచ్ ఓ గా నియమితులైన డాక్టర్ లలితా దేవి పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో ఆరోగ్య సేవల పరిస్థితులపై చర్చ జరిగింది.పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి డాక్టర్ లలితా కి శుభాకాంక్షలు తెలియజేస్తూ,జిల్లాలో మెరుగైన ఆరోగ్య సేవల కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఎల్ హెచ్ పి ఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్



పరిగి నియోజకవర్గంలోని పాల సీతలికరణ కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి 28 సంవత్సరాలు పూర్తి చేసుకొని 29 వ సంవత్సరంలో అడుగుపేటుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు 1997 జులై 01 నా కామ్రేడ్ మారోజు వీరన్న నాయకత్వంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భవించింది మా తండాలో మా రాజ్యం తండాలను గ్రామ పంచాయితీ లుగా ఎర్పాటు చెయ్యాలని పోరాటం ప్రారంభించింది ఎల్ హెచ్ పి ఎస్ సంఘం మారోజు వీరన్న సలహా సూచనలతో జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్ గారి నాయకత్వంలో తండాలను గ్రామ పంచాయితీ లూగా సాధించుకుంది గత తెరాస ప్రభుత్వం లో 3000లకు పై చిలుకు తండాలను గ్రామ పంచాయితీలను సాధించుకున్నాము అని అన్నారు తండా పంచాయితీ తో పాటు గిరిజనులకు 10 % శాతం రిజర్వేషన్ కూడా గత కెసిఆర్ ప్రభుత్వం తో పోరాటం చేసి 10 శాతం రిజర్వేషన్ ను సాధించిన ఘనత ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్, రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్, రాష్ట్రంలో ఉన్న ఎల్ హెచ్ పి ఎస్ కార్యకర్తలది అని అన్నారు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జయంతిని ఐచ్చిక సెలవు దినంగా సాధించడం జరిగింది భవిష్యత్తులో తండాలను రెవెన్యూ గ్రామ పంచాయితీ లుగా, సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవు, 10% శాతం రిజర్వేషన్ ను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చే వరకు లంబాడి హక్కుల పోరాట సమితి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలోని అందించిన హక్కుల ఆధారంగా రాజ్యాంగ బద్ధంగా పోరాటం చేసి హక్కులను సాధించేవరకు పోరాటం కొనసాగుతుంది అని అన్నారు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డీ ప్రభుత్వం చేసిన కుల ఘనణలో లంబాడి గిరిజనుల జనాభా ను వెంటనే బహిర్గతం చెయ్యాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్,జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, తెలంగాణ విద్యావంతలఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల ఉపాధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి రఘురామ్, దళిత సంఘాల జిల్లా నాయకులు రాములు, బహుజన సేన జిల్లా అధ్యక్షులు వెంకట్, ఎల్ హెచ్ పి ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ప్రోత్సాహం అందజేత.

శివంపేట. ప్రజా గొంతు న్యూస్, జూలై 2:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పెద్ద గొట్టిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2024 2005 విద్యా సంవత్సరం 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన శ్రీవల్లి,పరమేశ్వరి,అక్షయ భానుశ్రీ లకు సన్మానం చేయడంతో పాటు బ్యాగ్స్,బుక్స్, పెన్ను ప్రతి ఒక్కరికి వెయ్యి రూపాయల క్యాష్ బహుమతిని అందించిన పాఠశాల హిందీ ఉపాధ్యాయులు అబ్దుల్ సమీ, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, మానస, హర్ష, శ్రీనివాస్, నర్సింలు,భారతి, జ్యోతి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ చాలీసా విజయవంతంగా రెండో మంగళవారం బొజ్జ రాధిక ఇంటిలో జరిగింది

ప్రజా గుంతక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ధర్మ జాగరణ సమితి వారి ఆధ్వర్యంలో ,చర్ల ధర్మరక్ష సమితి ,కమిటీ సభ్యుల సన్నాహ సమావేశం జరిగినది .ప్రతి మంగళ చర్ల పరిసర ప్రాంతంలో నిర్వహిస్తున్న సత్సంగం ,అందులో కమిటీ వారు చేయవలసిన పనులు హనుమాన్ చాలీసా, భజన పాటలు అనంతరం భారతమాత హారతి కార్యక్రమం ఏ విధంగా నిర్ణయించాలి అని చర్చించుకుని తీర్మానించారు. ఈ సందర్భంగా మొదటివారం తాళ్లూరి వరలక్ష్మి ఇంటిలో సత్సంగం జరిగింది.ఈ రెండవ మంగళవారం చర్ల మండల ధర్మ రక్ష కమిటీ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ చాలీసా విజయవంతంగా రెండో మంగళవారం బొజ్జ రాధిక ఇంటి వద్ద భక్తుల సమక్షంలో సాయంత్రం సత్సంగం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులుఎంతో భక్తితో పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఎస్పీ రోహిత్ రాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



.అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మాతృశ్రీ కళాశాల

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెండవ, నాల్గవ,ఆరవ సెమిస్టర్ ఫలితాలలో చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బొమ్మకంటి శ్రావణి (బిఎస్సీ , -ఎంపీ సి ఎస్) 10/10 ఎస్జిపిఏ సాధించగా మరో 25 మంది పైగా విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ ఎస్ జి పి ఎసాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ లక్ష్య సాధనకై నిత్యం కృషి చెయ్యాలని కోరారు. మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మదర్ థెరిస్సా సేవా సదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం వంగవీడు వాస్తవ్యులు శీలం వెంకటేశ్వర రెడ్డి కృష్ణకుమారి దంపతుల చిన్న కుమార్తె హారిక రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.హారిక రెడ్డి మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ మీరు చదువుకునే చదువు లలో మంచి ఉత్తీర్ణత సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము వెంకటేశ్వర రెడ్డి కృష్ణకుమారి హరిత రెడ్డి పుట్టినరోజును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారికి చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలుమదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము మధిర 8328226423 9550819885.




# ఎల్ఓసి అందజేసిన ఉబ్బు వెంకటయ్యఆకుల ఇంద్రసేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ లో 11వ వార్డుకు చెందిన బాల్యం చంద్రయ్య కు అత్యవసర కాలు చికిత్స నిమిత్తం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బుదవారం రోజు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి 75000 వేల రూపాయల ఎల్ఓసిని అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండు మల్లయ్య మెగుదాల రమేష్ గౌడ్ 11వ వార్డ్ అధ్యక్షులు గోష్క వినయ్ గుర్రం పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 03 జులై 2025



## తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడికి నందకిషోర్ గుప్తా శుభాకాంక్షలు

హైదరాబాద్‌లో కలిసి అభినందనలు తెలిపిన రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు బీజేపీకి తెలంగాణలో నూతన నాయకత్వం అభినందనలు తెలిపిన నందకిషోర్ గుప్తారాష్ట్ర బలోపేతానికి మద్దతుగా నూతన అధ్యక్షుడి నాయకత్వం గ్రామీణ స్థాయిలో బీజేపీ వృద్ధి లక్ష్యంగారంగా రెడ్డి జిల్లా,ప్రతినిధి జూలై 2 (ప్రజా గొంతుక)

తెలంగాణ బీజేపీకి నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా బుధవారం నాడు హైదరాబాద్‌లో నూతన రాష్ట్ర అధ్యక్షుణ్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం మీదగా నందకిషోర్ గుప్తా మాట్లాడుతూ,"తెలంగాణ రాష్ట్ర బీజేపీ బలోపేతానికి ఈ కొత్త నాయకత్వం దిశగా మారుతుంది. కార్యకర్తలకు అండగా నిలబడి, పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకత్వం కీలకంగా పని చేస్తుంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.అనంతరం నూతన రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ,"పార్టీని గ్రామీణ ప్రాంతాల్లో ప్రబలంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తాం. ప్రతి కార్యకర్త విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, బీజేపీ విజయాన్ని మరింత శక్తివంతం చేస్తాం" అని తెలిపారు.ఈ సమావేశంలో మరికొంతమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షుడిని అభినందించారు.



## శ్రీ పోషమ్మ గుడి అభివృద్ధికి రూ.1.11 లక్షల విరాళం

లింగంధన దేవాలయానికి వి. లక్ష్మీనారాయణగౌడ్ దాతృత్వం
దేవస్థాన కమిటీ నుంచి కృతజ్ఞతలు, గ్రామస్థుల నుంచి ప్రశంసలు
షాద్‌నగర్, జూలై 2 (ప్రజా గొంతుక ప్రతినిధి):

కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో నిర్మాణం కొనసాగుతున్న పోషమ్మ గుడి అభివృద్ధికి షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వి. లక్ష్మీనారాయణగౌడ్ రూ.1,11,000 విరాళం అందజేశారు. గ్రామస్తుల కోరిక మేరకు దేవస్థాన అభివృద్ధికి భాగంగా ఈ విరాళాన్ని అందించగా, గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ఆయనను శాలువాతో సత్కరించి, పూలమాల వేసి ఘనంగా సన్మానించింది.ఆలయ నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి, భక్తుల విశ్వాసాన్ని బలపర్చడానికి ఈ సహాయం ఉపయుక్తమవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామస్థుల సహకారంతో గుడిని మరింత అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాగిళ్ళ చిన్న రామస్వామి, ఎన్. కృష్ణయ్య, ఎన్. జంగయ్య, ఎన్. కృష్ణ, ఎన్. బాబు, ఎన్. ఇస్తారి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరామర్శించిన అశోక్ సాదుల.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూలై 2 :

సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని చికిత్స పొందుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని బుధవారం హాస్పిటల్ లో పరామర్శించిన శివంపేట మండల భారతీయ జనతాపార్టీ యువ నాయకులు అశోక్ సాదుల , బీజేపీ సీనియర్ నాయకులు వెల్మకన్న మాజీ సర్పంచ్ కాజీపేట రాజేంధర్ , హవేలీ ఘనపూర్ మాజీ మండల అధ్యక్షులు ఈర్ల రంజిత్ రెడ్డి తదితరులు పరామర్శించారు. అనంతరం రఘునందన్ రావు, అశోక్ సాదుల తో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ప్రతి గ్రామంలో గెలిచి బీజేపీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీలి నాగేష్ , చంద్రం గౌడ్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ డాక్టర్స్ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

నేరేడ్ మెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జాతీయ డాక్టర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి డాక్టర్లకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం రోగి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, వారి స్వంత ఆరోగ్యాన్ని పణంగా పెడతూ ఇతరులకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసే వ్యక్తులు తమ స్వంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, సమాజానికి వారి అమూల్యమైన సహకారాన్ని అందించడం సమాజంలో వైద్యుల పాత్రల ప్రాముఖ్యతను గుర్తించి, అభినందించడానికి భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.అండ్. హెచ్.ఓ డా.శోభ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఏపీఓ,సిఈఏ డాక్టర్ వినోద్ కుమార్,డాక్టర్ శ్రీకాంత్,సిహెచ్ఓ రాము, హెడ్ నర్స్ తెరిసా, వినాయక నగర్ యుపిహెచ్సి ఏఎన్ఎంలు వి.మంగ, శ్రీదేవి,జగదాంబ,కవిత ప్రేమలత, సువర్ణ,అమృత తదితరులు పాల్గొన్నారు.



## సూరిపల్లి నుండి చిన్నకోర్పోల్ వరకు బీటీ రోడ్డు శంకుస్థాపన

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి నుండి చిన్న కోర్పోల్ వరకు బీటీ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామ పంచాయతీకి రోడ్డు సౌకర్యం కల్పించుట కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యంమని మరియు చిన్న కోర్పోల్ నుండి ఇతర తాండాలకు కూడా బీటీ రోడ్డు మంజూరు చేయిస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ , నర్సంపేట కోర్టు ఏజీపీ శివ , సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాటి శ్రీనివాస్, మరియు చిన్నకోర్పులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్, కొయ్యడ రాజుగారు, బత్తిని ఎల్లయ్య , గంగపురి చంద్రమౌళి, కొయ్యడ ఐలయ్య, శ్రీనివాస్ పులి రంజిత్, ఆత్మకూరు సారంగపాణి, బొడ్డుపల్లి యాకయ్య, ఆత్మకూరు సతీష్, అన్ని బోయిన పెద్ద రాజు, తొగరు రాజు, కొయ్యడ శ్రీనివాస్, లింగాల మల్లయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ క్లబ్ సభ్యులు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు



## మక్తఅంబేద్కర్ కాలనీలో సీసీ రోడ్డుకు శ్రీకారం

ఇది ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన అభివృద్ధి మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్శంషాబాద్, జూలై 2(ప్రజా గొంతుక ప్రతినిధి):

మక్త అంబేద్కర్ కాలనీవాసుల సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. కాలనీలో రహదారి సమస్యకు పరిష్కారం దొరికింది. నూతనంగా మంజూరైన సీసీ రోడ్డుకు మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్ మంగళవారం పునీతంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయిల్ కుమార్ మాట్లాడుతూ "ఇది ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన అభివృద్ధి చర్య. ఎన్నో ఏళ్లుగా ఇక్కడి వాసులు ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు కల నేడు నెరవేరింది. పనులను ప్రామాణికంగా, వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించాం" అని పేర్కొన్నారు.పునీతమైన పర్యావరణంలో ప్రారంభమైన ఈ పనులు కాలనీవాసుల్లో హర్షం కలిగించాయి. నిత్యం తడిబడి, ఇబ్బందులు పడే పరిస్థితి నుంచి ఉపశమనం లభిస్తుందన్న ఆశతో ప్రజలు మాజీ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు, కాంట్రాక్టర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అడిషనల్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన...

-కాంగ్రెస్ పార్టీ గద్వాల జిల్లా సీనియర్ నాయకులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 2( ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా వి.లక్ష్మీనారాయణ కి ప్రమోషన్ వచ్చిన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, టిఎన్ఆర్ జగదీష్, ఇమ్మనేయిల్ తదితరులు మర్యాదపూర్వకంగాకలిసిశుభాకాంక్షలుతెలియజేశారు.




## గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తు ఆహ్వానం...

ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు నందు,ఒకేషనల్ విభాగంలోగెస్ట్ ఫ్యాకల్టీ ఎం ఎల్ టి సబ్జెక్టు లో బోధించడానికి. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 2 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తులకు ఆహ్వానం ఎం డి. పాథాలజీ/మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ/డిసిపి,ఎం. ఎస్.సి. మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ / ఎంఎల్‌టి, బి. ఫార్మసీ/ఎంఎస్సీ జెనెటిక్స్,ఎంబిబిఎస్/ఎంబిబిఎస్(హెూమ్)/బిహెచ్ఎంఎస్,పీజీడీ. క్లినికల్ బయోకెమిస్ట్రీ., అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు.02-07-2025 నుండి 05-07-2025 శనివారం వరకు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కార్యాలయం గద్వాల నందు విద్యార్హతలకు సంబం ధించిన జిరాక్స్ కాపీలను దరఖాస్తు ఫారంకు జతచేసి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు సమర్పించగలరని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి హృదయ రాజ్ ప్రకటన తెలిపారు.



## జులై 7 న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రావణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ పేరు పక్కన మాదిగ అని రాసి మాదిగల తో పాటు సబ్బండ పీడిత కులాల ఆత్మగౌరవ పతాక నిలిచిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదిక పెంచాలని ఉద్యమించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పి సాధించి కోట్లాది మాదిగల ఉపకులాల జీవితాల్లో వెలుగులు విరజిమ్మె ఫలితాలు ఇచ్చే గొప్ప భవిష్యత్తును ప్రసాదించాలని అన్నారు.వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న ఆరోగ్యశ్రీ సాధనలో,పెన్షన్ పెంపు పోరాటాల్లో సబండ కులాలకు హక్కుల సాధన పోరాటాలకు దిక్సూచిగా నిలిచారని భారత ప్రభుత్వం కృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని అన్నారు.అలాగే ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా ప్రతి మాదగ పల్లెల్లో పండుగ వాతావరణం లాగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్,బోయ సంపత్,బోయ అరవింద్,తూర్పుంటి వంశీ, బోయ వంశీఅఖిల్,ప్రకాష్ బోయ సృజన్ ఆకాష్, అభిలాష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## సహకార సంఘాల ద్వారా రైతులు ఇబ్బందులు పడకుండా ఎరువులు సరఫరా చేయాలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కలెక్టర్ శ్రీమతి సత్య శారద రెడ్లవాడ గ్రామంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు ప్రస్తుత వానాకాలం సీజన్ కు సంబంధించి సరఫరా జరుగుచున్న యూరియా అమ్మకాలు మరియు నిల్వలను పరిశీలించి రైతులతో మాట్లాడారు, రైతులకు ప్రభుత్వం ద్వారా పంటలకు కావలసిన యూరియా ను, అందుబాటులో ఉంటుందని రైతులు యూరియా కోసం ఆందోళన చెందకూడదనీ ,రైతులు సమయానుసారం మరియు పంట దశను బట్టి యూరియా కొనుగోలు చేయాలని, అవసరానికి మించి యూరియా ను తీసుకెళ్ళొద్దని తెలిపారు సహకార సంఘాలు మరియు ఎరువుల డీలర్లు %జూశీం ఝఎష్ట్రఱఅవం% ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు చేయాలని, యూరియా స్టాక్ నిల్వలలో వ్యత్యాసాలు లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు

## సీఎంఆర్ఎఫ్ భారీ సాయం

ఎల్వోసీ పత్రం అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
షాద్‌నగర్, జూలై 2:(ప్రజా గొంతుక)



నందిగామ మండలం వీర్లపల్లి పరిధిలోని అంతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డికు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి రూ. 3 లక్షల 50 వేల ఆర్థిక సహాయం మంజూరు అయ్యింది. బుధవారం షాద్‌నగర్‌లోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో, బాధితుడి కుమారుడికి ఎల్వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బాధితులకు మెరుగైన వైద్యం అందేలా పలు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు అనేక మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. ఇది గిరిజనులు, బడుగు, బలహీన వర్గాలకు కొండంత భరోసాగా మారింది” అని పేర్కొన్నారు.ఇలాంటి సహాయ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వి6 రిపోర్టర్ రాజేష్ తండ్రి దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరు

చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సంతాపం ప్రకటించిన ఎమ్మెల్సీ కుటుంబానికి భగవంతుడు శక్తిని కల్పించాలని ప్రార్థన షాద్‌నగర్, జూలై 2 (ప్రజా గొంతుక):

షాద్‌నగర్‌కు చెందిన వి6 న్యూస్ రిపోర్టర్ రాజేష్ తండ్రి నూలి నర్సింగ్ రావు మృతితో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి సభ్యుడు నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యాడు. చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, మృతికి సంతాపం తెలిపాడు. కుటుంబ సభ్యులు ఈ బాధను ధైర్యంగా ఎదుర్కొనాలని, భగవంతుడు శక్తిని ప్రసాదించాలని కోరుతూ ప్రార్థనలు చేశాడు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ కృష్ణ, బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్, సాగర్, మధు, ఇతర స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అగ్రగామి మెదక్ నియోజకవర్గం

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిధి జులై 02)

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.

బుధవారం మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యులు మైనం పల్లి రోహిత్ రావు. ఈ సందర్భంగా మైనం పల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచేందుకు 30 కోట్ల రూపాయల తో మెదక్ చర్చి, అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేశామన్నారు. ఈరోజు మెదక్ మున్సిపాలిటీ పరిధిలో. 03 కోట్ల 65 లక్షలు రూపాయలతో సుభాష్ నగర్ కాలనీలో కోటి 40 లక్షల రూపాయల తో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేశామని,2 కోట్ల 13 లక్షల వ్యయంతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చర్చిలో మేన్ గేట్ నుండి చర్చి వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. 8 లక్షల రూపాయల వ్యయంతో వెంకట్రావు నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంనిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. వచ్చే నాలుగేళ్లలో మెదక్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామన్నారు.ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతో అభివృద్ధి దిశగా ముందుకు పోతున్నామన్నారుఅనంతరం మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్లకు శానిటేషన్ పరికరాలు రైన్ కోట్స్, మాస్కులు, పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ కౌన్సిలర్స్,ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## మాజీ సర్పంచ్ సంగీతరావు కు ఘనంగా నివాళులు అర్పించిన సింగరేణివిశ్రాంతఉద్యోగుల సంఘం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం బుధవారం కొత్తపల్లి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ కీర్తి శేషులు చీమల సంగీతరావు గారి సంవత్సరీక కార్యక్రమానికి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం పక్షాన హాజరై సంగీత రావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజేల్లి వెంకటయ్య, నాయకులు మాజీ సర్పంచి మామిడాల రాజేశం పట్టపోశ ఎల్లయ్య , ఎమ్మార్ సింగడే, బి కృష్ణస్వామి , దశరథం , ఎస్.కె నురోందన్ , జె డాక్టర్ , సిహెచ్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆందోల్ మైసమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గ్రామం దండు మల్కాపురం,నందు 2/7/2025 రోజున హుండీ విప్పి లెక్కించగా 105 రోజులకు గాను 10,94,990 రూపాయలు వచ్చినవి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు తెలిపి ఉన్నారు.ఇట్టి కార్యక్రమంలో కె భాస్కర్ సహాయ కమిషనర్ నల్గొండ వారు మరియు దేవస్థానం చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి ధర్మకర్తలు బుర్ర స్వామి గౌడ్,కంచర్ల ప్రవీణ్ రెడ్డి,అత్తాపురం అంజిరెడ్డి,గుండ్ల అశోక్, చింతంపల్లి జంగయ్య,ఎల్లంకి రమేష్ చారి,ఎద్దుల పరమేష్ యాదవ్,చేపూరి మహేష్, పబ్బు కిరణ్ గౌడ్,శ్రీమతి సంఘం యాదమ్మ మల్లేష్, అర్చకులు శివప్రసాద్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఏ. సత్తిరెడ్డి మరియు భక్తులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

ప్రముఖ వ్యాపారవేత్త మామిడి యుగంధర్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన లింగారం సురేష్, ఎర్రోళ్ల జగన్ షాద్ నగర్, జూలై 2 (ప్రజా గొంతుక)

ప్రముఖ వ్యాపారవేత్త మామిడి యుగంధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారం సురేష్ గౌడ్, ఎర్రోళ్ల జగన్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో యుగంధర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం (బొకే) అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ“ప్రియమైన స్నేహితుడు యుగంధర్ రెడ్డి జన్మదినాన ఆయనకు ఆయురారోగ్యాలతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని కోరుకుంటున్నాం. భగవంతుడు అన్ని రంగాల్లో విజయాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాం” అని అన్నారు.





## లక్ష్మణ్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు

శాలువాతో సత్కరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
షాద్ నగర్, జూలై 2 (ప్రజా గొంతుక):

షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల పరిధిలోని తాటిగడ్డ తాండకు చెందిన కాంగ్రెస్ యువనేత జటావత్ లక్ష్మణ్ నాయక్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లక్ష్మణ్ నాయక్‌ను శాలువాతో సత్కరించి, కేక్ తినిపిస్తూ అభినందనలు తెలిపారు. భగవంతుడు ఆయురారోగ్యాలతో కూడిన దీర్ఘాయుష్షు, సుఖసంతోషాలతో కూడిన జీవితం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ ఎంపీపీలు శివ శంకర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, తాటిగడ్డ తాండ గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 03 జూలై 2025



## ఉద్యోగ విరమణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

బుధవారం రోజునచౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ యాదవ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మానం జయశ్రీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి హాజరై యాదవ రెడ్డి ని పూలమాల శాలువా తో ఘనంగా సన్మానించారు.ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ చేయవలసిందిగా అలాగే యాదవ రెడ్డి చాలా సిన్సియర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని అన్నారు. అలాగే తన శేష జీవితంలో ఆయురారోగ్యాలతో పాటు కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐ మన్మధ కుమార్ అలాగే రూరల్ సీఐ రాములు చౌటుప్పల్ ఎస్సైలు యాదగిరి,నర్సిరెడ్డి రామన్నపేట ఎస్సై మల్లయ్య నారాయణపురం ఎస్సై జగన్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజు ఎర్రబెల్లిపై చేసిన వాస్తవాలు నిజం కదా?

-ఎమ్మెల్యే నాగరాజును విమర్శించడం సిగ్గుచేటు
-టీపీసీసీ మాజీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకరపై చేసిన వాక్యాలు దొరల పాలన అనడం కరెక్ట్ కాదా పాలకుర్తి ప్రజలు ఎందుకు తీర్పునిచ్చారు ఇంకా తెలవదా ? బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమార్ స్వామి మాట్లాడడం విడ్డూరకరంగా ఉంది నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదు ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే నాగరాజు పోలీస్ గా ఉన్నప్పుడు సహాయ సహకారాలు అందించాడని అనడం ఎలక్షన్లలో మళ్లీ టిక్కెట్ రాకపోవడం అనడం నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు వర్ధన్నపేట నియోజకవర్గంలో కనివిని రీతిలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని మహేష్ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో సంక్షేమ పథకాలు ప్రజలు సంతోషకరంగా ఉన్నారని ఓర్వలేక బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో వర్ధనపేట గడ్డ పై కాంగ్రెస్ మళ్లీ ఎగర వేస్తుందని మహేష్ అన్నారు.



## వెల్జల్‌లో ఇంద్రమ్మ ఇండ్ల పరిశీలన

బేస్మెంట్ పూర్తి చేసినవారికి బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేసిన డీఈ సురేష్
తలకొండపల్లి, జూలై 2 (ప్రజా గొంతుక):

తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామంలో ప్రజా ప్రభుత్వ పథకంలో మంజూరైన ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం డిప్యూటీ ఇంజినీర్ (డీఈ) సురేష్, అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) రామచంద్రయ్య కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డీఈ సురేష్ మాట్లాడుతూ, "ఇండ్ల నిర్మాణంలో బేస్మెంట్ దశ పూర్తిచేసిన లబ్ధిదారులకు త్వరలోనే బిల్లులు మంజూరు చేస్తాం. పనులు నాణ్యతగా, వేగంగా సాగాలని కోరుతున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు హీనా ఆరిఫ్, పులిజాల విష్ణు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. రవి తదితరులు పాల్గొన్నారు.



## జూలై 7న జరిగేఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ నాయకులు అరికెళ్ల దేవయ్య మాదిగ, ముక్కెర ముఖేష్ మాదిగ, తుడుం వెంకటేష్ మాదిగ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జులై 2 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణం పనుల చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ హాజరై పనులు ప్రారంభించారు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లకు వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల వ్యాప్తంగా ఘనంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా వాతావరణాన్ని గ్రామ గ్రామాన ప్రతి మాదిగ ఆత్మగౌరవంతో జెండా ఎగురవేయాలని జూలై 7న జరిగే ఎంఆర్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అరికెళ్ల దేవయ్య, మారేపల్లి చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, బిఆర్ఎస్ నాయకులు ధైనంపెల్లి సుమన్, మారేపల్లి మోహన్, కరణ్ బాబు, ధైనంపెల్లి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా పెద్దమ్మతల్లికి బోనాలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూలై 2 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో బుధవారం ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల పెద్దమనుషులు మోరే రాజయ్య మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మతల్లి బోనాలను ప్రతి ఏట ఆడపడుచులు నైవేద్యం వండుకొని బోనాలను ఎత్తుకొని డీజే డప్పు సప్పుల్లా మధ్య ఊరేగింపుగా పెద్దమ్మ తల్లి గుడి వద్దకు వెళ్లి దేవతకు నైవేద్యాన్ని సమర్పిస్తారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వేడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మోరే శ్రీను,కూరాకుల రాజు, సామంతుల సురేష్, బల్ల శ్రీను, కూరాకుల సంతోష్, మోరే శ్యాంసుందర్, తుమ్మల శ్రీపాల్, బోయిన పైడి తదితరులు పాల్గొన్నారు.

## జై బాబు జై భీమ్ జై సంవిధాన్" ముఖ్య కార్యకర్తల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పిలుపునిచ్చారు.ఈనెల 4వ తేదీన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ"జై బాబు జై భీమ్ జై సంవిధాన్"ముఖ్య కార్యకర్తల సమావేశం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా,ఏఐసీసీ అధ్యక్షులుమల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారు. పీసీసీ కార్యవర్గం, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలి.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంటుకు సంబంధించిన సమీక్షా సమావేశం జరిగింది. అందులో శాసనసభ్యులు, పీసీసీ కార్యవర్గ సభ్యులు, వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యల్.బి. స్టేడియం హైదరాబాద్ లో నిర్వహించదలచిన సమావేశానికి ప్రతి ఒక్కరూ తగిన విధంగా సన్నద్ధం కావాలని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రణాళికా సమావేశాలలో చురుకుగా పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కొండా సురేఖను ఎమ్మెల్యే పదవికి అనర్హురాలిగా ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే ఎన్నికల కోసం రూ.70 కోట్లు ఖర్చు చేశానని వ్యాఖ్యలు చేసిన కొండా మురళి ఒక అభ్యర్థి వ్యక్తిగతంగా కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధమని,డబ్బుతో ఓట్లును కొన్నట్లు వ్యాఖ్యలు ఉన్నాయని కొండా సురేఖను ఎమ్మెల్యే పదవికి అనర్హురాలిగా ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మరియు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## చేనేతలకు రుణమాఫీ చెయ్యడం చారిత్రాత్మక నిర్ణయం

-టీపీసీసీ చేనేత విభాగం రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):







కొత్తవాడలో చేనేత కార్మికుల తో స్వీట్లు పంచుకుని పండగ చేసుకున్న నేతన్నలు.చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని స్వీట్లు పంచిన చిప్ప వెంకటేశ్వర్లు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాసాని కరుణాకర్ నేత,తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం నిన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేనేత కార్మికులకు 33 కోట్ల రూపాయల మేర చేనేత రుణమాఫీ చెయ్యడం జరిగింది.గత ప్రభుత్వం కేటీఆర్ చేనేత మంత్రిగా ఉండి చెయ్యని రుణమాఫీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సు ప్రారంభోత్సవం లో మాట ఇచ్చి 2017 ఏప్రిల్ 1 సం నుండి ఆగస్ట్ 2024 మార్చ్ 31 వరకు చేనేత కార్మికులు తీసుకున్న లక్షలోపు వ్యక్తి గత రుణాలను మాపి చేసి చేనేత కుటుంబాలలో పెద్దన్న ఐన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ చేనేత కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు ఎంత ముఖ్యమో ఆ తర్వాత చేనేత కార్మికులు అంత ముఖ్యం అని వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చెయ్యడం ద్వారా ఈ ప్రభుత్వానికి ఋణపడి ఉన్నామని చిప్ప వెంకటేశ్వర్లు నేత అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు సంబరాలు చేసుకోవాలని అందులో చేనేత విభాగం రాష్ట జిల్లా కార్యవర్గాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నంబి మురళి,ఈగ శ్రీధర్,కట్ల స్వామి,ఆడెపు చంద్రమౌళి,గుర్రం రాజమౌళి,ఆనందం వెంకటయ్య,గోంగూర నారాయణ,నాసం లావణ్య,వంగ రేఖా,కందకట్ల సరళ,జెట్టబోయిన స్వరూప పాల్గొన్నారు.



## వాననీటి నిల్వల తొలగింపు తో పాఠశాల రహదారికి మోక్షం

ప్రజా గొంతుక న్యూస్ జులై2/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(రామవరం) తెలంగాణలో నిరవధికంగా కురుస్తున్న భారీ వర్షాలకు కాలువలు లేక జలమయమైన రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల రహదారికి మోక్షం లభించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ పరిస్థితిని చూసి చలించిపోయిన కొత్తగూడెం ఎంఈఓ (మండల విద్యాశాఖాధికారి) ప్రభుదయాల్, స్వయంగా రంగంలోకి దిగారు.పాఠశాల హెచ్‌ఎంగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రభుదయాల్, ఎవరి సహాయం కోసం ఎదురు చూడకుండా తానే కదలిక తీసుకున్నారు. చేతిలో పార పట్టుకుని, పాఠశాల రహదారిపై నిలిచిపోయిన వాననీటిని తొలగించేందుకు పూనుకున్నారు. గంటల తరబడి శ్రమించి, రోడ్డుకు ఇరువైపులా తాత్కాలిక కాలువలను తవ్వి, నీటిని సురక్షితంగా బయటకు పంపే ఏర్పాట్లు చేశారు. ఈ చర్యతో రహదారిపై నిలిచిన నీరు పూర్తిగా బయటకు వెళ్లిపోవడంతో, విద్యార్థులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.ప్రభుదయాల్ చేసిన ఈ కృషిని పాఠశాల యాజమాన్యం, స్థానిక ప్రజలు అభినందించారు. ఒక ఉన్నతాధికారి స్వయంగా ఇలాంటి పని చేయడం అరుదని, ఆయన నిబద్ధతకు ఇది నిదర్శనమని కొనియాడారు. విద్యార్థుల సంక్షేమం పట్ల ఎంఈఓ ప్రభుదయాల్‌కు ఉన్న శ్రద్ధను ఈ సంఘటన తెలియజేస్తుంది. ఈ ఘటన మరికొందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ప్రజల ఆశిస్తున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మలబార్ గోల్డ్ యూనిట్ ప్రారంభానికి సిద్ధమవుతున్న మహేశ్వరం.

మలబార్ గోల్డ్ యూనిట్ ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు %-% కెఎల్ఆర్, దీప భాస్కర్ రెడ్డి నేతృత్వంలో ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కెసి తండా గ్రామపంచాయతీలో మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించిన నూతన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు త్వరలో విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిచన్న లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి తదితరులు సందర్శించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

## ఎల్బీ స్టేడియంలో జూలై 4న "క్షేత్రస్థాయికార్యకర్తలసమ్మేళనం"

టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు భట్టి విక్రమార్క, మంత్రులు సమీక్ష
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



"జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమం కింద తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న "క్షేత్రస్థాయి కార్యకర్తల సమ్మేళనం" ఏర్పాట్లను అధికారులు పటిష్టంగా కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కలిసి స్టేడియాన్ని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మంది కార్యకర్తలు పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను ఈ కార్యక్రమం ద్వారా ప్రదర్శిస్తారని తెలిపారు. కార్యకర్తలకు ఉత్తేజం కలిగించేలా సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు అన్ని విభాగాల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. పార్టీ పునర్నిర్మాణ దిశగా ఈ సమ్మేళనం కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని భద్రతా ఏర్పాట్లను ఇప్పటికే పరిశీలిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.



## మహేశ్వరం మహిళా కమిటీల నూతన నియామకాలు
## కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించిన నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ ఆదేశాల మేరకు,మహేశ్వరం నియోజకవర్గ మహిళా కమిటీలు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో,మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమత నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలిగా భవనం పద్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రటరీగా సుగుణ,కందుకూరు మండల అధ్యక్షురాలిగా కవిత,కందుకూరు జనరల్ సెక్రటరీగా ప్రభావతి,మీర్పేట్ వైస్ ప్రెసిడెంట్‌గా రేణుక,జలపల్లి మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా నజీమ్ సుల్తానా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొని, కొత్త కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది.

## ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజును విమర్శించడం సిగ్గు చేటు

46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృధి పథంలో తీసుకెళ్తున్న శాసన సభ్యులు కేఆర్ నాగరాజుని విమర్శించడం సిగ్గుచేటు బిఆర్ఎస్ నాయకులు స్థాయిలు మార్చి విమర్శించడం మానుకోవాలని 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గం ఆరు సార్లు ఎమ్మెల్యే,ఒక్క సారి ఎంపీ అని అంటున్న ఎర్రబెల్లి దయాకర్ రావు,వర్ధన్నపేట నియోజక వర్గంలో ఉన్న దళితుల ను రాజకీయంగా కానీ,ఆర్థికంగా కానీ ఏ ఒక్క దళితున్ని ఏదగనిచ్చారో సమాధానం చెప్పాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం పక్షాన డిమాండ్ చేశారు.పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పని చేసి ఈ నియోజక వర్గంలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీ లకు కొత్త భవనాలను ఇవ్వలేదు,కనీసం సర్పంచ్ లకు నిధులు ఇవ్వని దయాకర్ జనరల్ నియోజక వర్గం పాలకుర్తిలో ఓడి అక్కడ ఉండకుండా ఈ దళిత నియోజక వర్గంలో నీకేమి పని? ఒక్క దళితుడిని రాజకీయంగా ఏదిగనిస్తే దొర పెత్తనం ఉండదనే ఏ ఒక్క దళితున్ని రాజకీయంగా ఎదగనివ్వలేదు కె ఆర్ నాగరాజు ఎస్సై నుండి సిపి స్థాయి వరకు ఎదిగిన వ్యక్తి డిపార్ట్మెంట్ లో పని చేసినప్పుడు కేసీఆర్ మెచ్చి ప్రభుత్వం ప్రశంసించింది.నీలా రేషన్ డీలర్ స్థాయి నుండి దొర అనే కార్డ్ తో రాజకీయాలకు వచ్చావు,దొర సహకారం తోనే రాజకీయంగా ఎదగడం జరిగింది.కోనారెడ్డి చెరువు(బారాస)హయాంలో తెగిపోతే గత పదేళ్లుగా పట్టించుకోలేదు ఆనాడు కనీసం అసెంబ్లీ లో మాట్లాడని చరిత్ర మీది.కానీ ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీలో కోనారెడ్డి చెరువు గురించి మాట్లాడి ఎండ వాన,సైతం లెక్క చేయకుండా కోనారెడ్డి చెరువు నుండి రోళ్ళకల్లు వరకు నడిచి సొంత ఖర్చు సాపు చేస్తూ రైతులకు సాగు నీరు అందించిన ఘనత ఎమ్మెల్యే నాగరాజుది.బారాసా వాళ్ళు విమర్శించడం కాదు చేతనైతే సర్పంచ్,ఎంపీటీసీ లుగా గెలుపొందాలి. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వని చరిత్ర మీది,పది సంవత్సరాలకు ముందు మళ్ళీ ఇప్పుడు రేషన్ కార్డులు,ఇండ్లు ఇస్తున్న చరిత్ర మాది కాంగ్రెస్ పార్టీది.దళిత ఎమ్మెల్యే నాగరాజు ని విమర్శింప చేస్తున్నా దయాకర్ రావు రాబోయే స్థానిక ఎన్నికల్లో దళిత కాలనీలలో తిరుగ నివ్వమని హెచ్చరించారు.

## విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మక మైన బోధన అందించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం సైకిల్స్ ఏర్పాటు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మకమైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తాన్ పూర్ గ్రామం మాజీ సర్పంచ్ కీ.శే .తానిపర్తి కాంతారావు జ్ఞాపకార్థం వారి 6 కుమారులు పాఠశాలకు అందించిన దాదాపు 5 లక్షల రూపాయల విలువ గల ఎలెక్ట్రిక్ ఆటో ను, 19977-78 సంవత్సర 7వ తరగతి విద్యార్థులు అందించిన 2 లక్షల 16 వేల రూపాయల విలువ గల డైనింగ్ టేబుల్ సెట్ లను ప్రారంభించారు. సుల్తాన్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా 9 లక్షల రూపాయలతో శిథిలావస్థలో ఉన్న డైనింగ్ హాల్ రిన్నోవేషన్ పనులు, 5 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత రోడ్డు, గేటు ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన షూస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిల్స్ అందించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు దాతలు అందించిన కిచెన్ షెడ్డు కు అవసరమైన 9 డైనింగ్ టేబుల్స్, 18 బెంచీలను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు తహసీల్దార్ యాకన్న, ఎంపిడిఓ భాస్కర్ రావు, మండల విద్యాశాఖ అధికారి పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర చారి, సంతోష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ కు మొదలైన వరద ప్రవాహం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూలై:02



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం మొదలైంది. బుధవారం ఉదయం 9 గంటల వరకు ప్రాజెక్టు వివరాలిలా. ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 25789 క్యూసెక్కులుండగా, ఔట్ ఫ్లో 900 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 517.10 అడుగుల మేర నీరు ఉంది. ప్రాజెక్టు పూర్తి సాయి నీటి నిలువ సామర్థ్యం 312.045 టీఎంసీలు కాగా ప్రస్తుతం 144.0402 టీఎంసీల నీరు నిల్వ ఉంది..

## దాన గళ్ళ యాదగిరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాపోలు రాములు

మేడిపల్లి మండలం రెండు జులై 2028



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాన గళ్ళ యాదగిరికి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ రాపోలు రాములు తన ఇంటి వద్ద శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం రాపోలు రాములుమాట్లాడుతూ ఇలాంటి మరెన్నో జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవాలని మునుముందు ఉన్నత పదవులు అలంకరిస్తూ నిత్యం ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి బోడుప్పల్ మున్సిపల్ దేవేందర్ నగర్ ఫేస్ 2లోసీనియర్ ఋషి భగవంత్,కొండ శ్రీనివాస్, మాలెపాక శంకర్ ,అంజయ్య అలాగే మంచినీళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగినది



## పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా కొమ్మిడి వెంకట్ రెడ్డి ఎన్నిక

వలిగొండ జూలై 2 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొమ్మిడి వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రోజున ఆయనకి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా డైరెక్టర్లుగా పర్వతం సత్తయ్య, వాకిటి సంజీవరెడ్డి, పర్వతం రాజు కందడి శ్రీనివాస్ రెడ్డి, వరకంతం మమత, కంబాలపల్లి లింగస్వామి, వడ్డేమాన్ ఎల్లయ్య, మంద ప్రేమదాసు, బుగ్గ మల్లయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు వేముల వంశీ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 03 జులై 2025



# మహేశ్వరం మండల్ ఐ.ఎన్.టి.యు.సి ప్రెసిడెంట్‌గా శివ యాదవ్ నియామకం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి సర్ చేతుల మీదుగా మహేశ్వరం మండల్ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడిగా మొహబత్ నగర్ గ్రామానికి చెందిన శివ యాదవ్ కి నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ,కార్మికుల హక్కుల కోసం నిబద్ధతతో పనిచేయాలనే ఆకాంక్ష వ్యక్తమైంది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి కార్మిక విభాగం అధ్యక్షులు నడికుడ శివ,ఎస్టీసీఎల్ మాజీ అధ్యక్షులు నేనవత్ రాజు నాయక్,మద్ది కరుణాకర్ రెడ్డి,మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్ష

వీ6 జర్నలిస్ట్ రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జూలై 2 (ప్రజాగొంతుక):



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఆదర్శంగా సేవలందించి మృతి చెందిన నూలి నర్సింగరావు దశదినకర్మ బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి శాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై, నర్సింగరావు కుమారుడు మరియు వి6 రిపోర్టర్ రాజేష్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"నర్సింగరావు మంచి వ్యక్తిత్వం కలిగినవారు. ప్రభుత్వ ఉద్యోగిగా విధులకు నిజాయితీగా పని చేసి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:మాజీ జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, రాజేందర్ రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్,మాజీ ఎంపీపీ శివశంకర్, మల్లేశం, విజయ్, తదితర స్థానిక నాయకులు.నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నర్సింగరావు %–% జర్నలిస్టు కేపీ జర్నలిస్టులతో కలిసి నివాళులు అర్పించిన రాఘవేందర్ గౌడ్, ఇతర మీడియా ప్రతినిధుల జర్నలిస్టు సంఘ నేత కేపీ మాట్లాడుతూ"తన ఉద్యోగ జీవితాన్ని ఎలాంటి మచ్చ లేకుండా గడిపిన నిజాయితీ పరుడు నర్సింగరావు. ఆయన మనల్ని శారీరకంగా విడిచిపోయినా, తన విలువలు, విధేయతల ద్వారా శాశ్వతంగా మిగిలిపోయారు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీడియా ప్రతినిధులు:షాద్‌నగర్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కేపీ, లక్కాకుల రమేష్ కుమార్, మామిడి రాజశేఖర్ గౌడ్, ఎమ్.డి. మస్తాన్, ఫయాజ్, గణేశ్, ప్రవీణ్ కుమార్, రాజు, రమేష్, మరియు పలువురు పత్రికా వర్గం సభ్యులు పాల్గొన్నారు.





# పదవీ విరమణ పొందిన జ్ఞానేశ్వర్, రాజేందర్ అధికారులను ఘనంగా సత్కరించిన బీజేపీ నేత శ్రీరాములు.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ ఇటీవల పదవీ విరమణ పొందిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు జ్ఞానేశ్వర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కమిషనర్ ని స్థానిక బీజేపీ కార్పొరేషన్ నేతలతో కలిసి ఘనంగా సత్కరించారు.అలాగే జాతీయ తపాలా శాఖలో నుండి పదవీ విరమణ పొందిన విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి ని కూడా శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముకేశ్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పెండ్యాల నరసింహ,జిల్లా కౌన్సిల్ సభ్యులు సోమేశ్వర్,మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి,కీసర కృష్ణారెడ్డి,ఇంద్రావతి,రవి నాయక్,కిషోర్,ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్,వెంకట్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, తిరుపతి రెడ్డి,దేవేందర్,దామోదర్ రెడ్డి,విక్కీ సాగర్,లత,కాసోజు అర్పితా చారి,నరసింహ, నాగేష్,రవీందర్ రెడ్డి,ప్రదీప్,సాయి,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కిచన్న లక్ష్మారెడ్డి అధ్యక్షతన ప్రిపరేటరీ సమావేశం

బొంతు రామోహన్,డా.పర్ణికా రెడ్డి సమక్షంలో కీలక సమీక్ష

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా:మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలోని కేఎల్ఆర్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ కిచన్న లక్ష్మారెడ్డి అధ్యక్షతన చేవెళ్ల పార్లమెంట్‌కు సంబంధించిన ప్రిపరేటరీ సమావేశం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామోహన్,చేవెళ్ల పార్లమెంట్ అబ్జర్వర్ %ఢ% ఎమ్మెల్యే డా.పర్ణికా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్‌లు,కన్వీనర్లు,కోఆర్డినేటర్లు,మార్కెట్ కమిటీ %ఢ% ఆలయ కమిటీల పాలకవర్గ సభ్యులు, సబ్‌కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూలై 8న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ...

– జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జూలై 8న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ , 1 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జూలై 8న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, జనరల్ సర్జరీ గైనకాలజిస్ట్ , ఆర్థోపెడిక్స్ నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వ బడుతుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 949485396 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలి

జిల్లా వ్యవసాయ అధికారి..... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



జిల్లా వ్యవసాయ అధికారి అధ్యక్షతన మధిర మండలం విత్తన మరియు ఎరువుల దుకాణం డీలర్లకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ డి.పుల్లయ్య మాట్లాడుతూ నాణ్యమైన విత్తనములు ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు అలానే యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా తగినంతగా రైతులకు అందించాలని తెలిపారు. నిబంధనలను పాటించని డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను పైపాటుగా వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ విజయచంద్ర మాట్లాడుతూ డీలర్లు అందరూ స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. అలానే జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేసి స్టాక్ ను పరిశీలించి తగు సూచనలు పాటించాలని డీలర్లకు హెచ్చరించారు.రాయపట్నం గ్రామంలోని పచ్చిరొట్ట వేసిన పొలంను సందర్శించి రైతులతో పచ్చిరొట్ట ఎరువుల యొక్క ప్రయోజనాలను ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. సహజసిద్ధంగా పచ్చిరొట్ట వాడకం వలన భూమిలో నత్రజని భాస్వరం పొటాష్ నిలువలు పెరుగుతాయని తెలిపారు. భూమి ఆరోగ్యంగా ఉంటుందని పచ్చిరొట్ట వేసి కలియ దున్నడం వల్ల రసాయనకి ఎరువులు వాడకం తగ్గుతుందని మరియు భూసారం పెరుగుతుందని వివరించారు. రైతులందరూ నానో డిఏపి నానో యూరియా పై పాటుగా వాడకం చేయాలని సూచించారు.దానివల్ల యూరియాలోని నత్రజని సమర్థవంతంగా పంటలకు ఉపయోగపడుతుందని తెలియజేశారు మరియు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ ఆత్మ కమిటీ సభ్యులు గోపాలరావు డీలర్లు టి.జిష్ణు కే గురుమూర్తి రైతులు పాల్గొన్నారు.

# ముర్మురు నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

– ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ముర్మురు నుంచి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూర్మురు హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి పంప్ హౌస్ ప్యానెల్ రూమ్లో గల మిషన్ భగీరథ ప్యానల్ బోర్డులో సాంకేతిక సమస్య తలెత్తడం వలన జూలై 2 ఉదయం 9.45 గంటల నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, మరమ్మత్తు పూర్తి కాగానే నీటి సరఫరా పునరుద్ధరించ బడుతుందని, అందరూ సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష- జూలై 15 నాటికి రోడ్ల పై ఎక్కడా ప్లాస్టిక్, చెత్త లేకుండా శుభ్రం చేయాలి**

**- పట్టణంలో కనీసం 300 ఇండ్లలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**



వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల పట్టణాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ లు పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, త్రాగు నీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వసూలు, వన్ మహోత్సవం సంబంధిత అంశాల పై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,. పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో ప్రతి రోజూ త్రాగు నీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి వార్డు పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య పనులను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రోడ్డు మీద చెత్త, ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు. ప్రతి రోజూ ఉదయం పారిశుధ్య కార్మికుల పని తీరు మున్సిపల్ అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జూలై నెలాఖరు వరకు సుల్తానాబాద్ పట్టణంలో డంప్ యార్డ్ సమస్య పరిష్కారం చేయాలని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో పని చేయని పారిశుధ్య కాంట్రాక్టర్ లను తొలగించాలని అన్నారు. రోడ్ల పై చిత్త వేయకుండా వాణిజ్య వ్యాపారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు జూలై 15 నాటికి రోడ్డు పై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకూడదని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రంగా మేయింటేన్ చేయాలని అన్నారు. మార్కెట్, పెట్రోల్ బంక్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ ఉండాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాలో చెత్త వేస్తే భారీ జరిమానా విధించాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల పై నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చివేయాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద పట్టణాలలో గ్రీనరి పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 2 మీటర్ల కంటే ఎత్తైన మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డ్ కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.మురికి కాల్వలో చెత్త వేసే వారిని గుర్తించేందుకు వార్డు అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ యంత్రాంగంతో సహకరించకుండా అపరిశుభ్రత వ్యాప్తి చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పట్టణాలలో ఎక్కడా అక్రమ నిర్మాణాలు జర్గడానికి వీలు లేదని, మన అనుమతులకు లోబడి నిర్మాణాలు జరుగుతున్నాయో లేదో రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు.పట్టణాలలోని రెసిడెన్షియల్ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనవసరమైన చెత్త ఉండకుండా చూడాలని అన్నారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించి పట్టణంలో 300 ఇండ్లలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు లక్ష్యంగా పని చేయాలని అన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ లో కూడా సోలార్ ప్యానెల్ ఏర్పాటు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష- పాఠశాల ప్రాంగణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- పాఠశాల వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోని, వాటి సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని మండలంలో 59 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రతి రోజు పాఠశాలలో ఫేషియల్ రికగ్నైంట్ సిస్టం ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. టీచర్లకు సెలవులు మంజూరు విషయంలో నిబంధనలు పాటించాలని, ఒకేసారి టీచర్లు అంతా సెలవులు పెట్టకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం స్కావెంజర్స్ నిధులను ప్రభుత్వం ముందుగానే విడుదల చేస్తుందని, పాఠశాల ప్రాంగణం, పరిసరాలను క్లీన్ గా మెయింటైన్ చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను ప్రతిరోజు పరిశీలించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. పాఠశాలలోనే త్రాగునీటి సరఫరా పైప్ లైన్ సరిగ్గా ఉందో లేదో పరిశీలించాలని అన్నారు. టీచర్లు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 10 నెలల పాటు సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు ఉపాధ్యాయులు ప్రణళికాబద్ధంగా పనిచేసేలా చూడాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు బోధన ఎలా ఉంటుంది, విద్యా ప్రమాణాలు పెంచడానికి ఇంకా ఏ చర్యలు తీసుకోవాలి ఇలాంటి అంశాల పై రివ్యూ సమావేశాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు సంయుక్తంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.కాంప్లెక్స్ పరిధిలో ఉన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని అన్నారు. హై స్కూల్ విద్యార్థులకు పాఠ్యాంశాల అర్థమయ్యేలా బోధించాలని అన్నారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశాలు ప్రతి నెలా జరగాలని, వీటికి కనీసం 60 శాతం తల్లిదండ్రులు హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వస్తువులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం క్రింద మొక్కల పెంపకం లక్ష్యాలు సాధించాలని, పెట్టిన మొక్కల జియో ట్యాగింగ్ వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్

**- నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్**

**- సిపి అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.,**





పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ పెంపొందించుకునేందుకు 'పోలీసు డ్యూటీ మీట్' నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జూలై నెలలో వరంగల్ లో నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా డిజిపి ఆదేశాల మేరకు కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత సాధించే దిశగా అవ గాహన కల్పించారు. సీపీ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని బుధవారం కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులకు మరియు సిబ్బంది కి 1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2.యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, 3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, 4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి పోలీసుల చేసుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రా, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారుఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, మల్లేశం, శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లా ల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 03 జులై 2025

# 3100 మంది విద్యార్థుల హాజరుతో

## అద్భుతంగా సాగిన సిప్ అబాకస్ పోటీలు

21వ తెలంగాణ ప్రాంథియ సిప్ అబాకస్ ప్రాడిజీ - 2025
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



శంషాబాద్ లోని కస్మిక్ కన్వెన్షన్ - 3 లో ఆదివారం 29-06-25 ఉదయం 21వ తెలంగాణ ప్రాంథియ సిప్ అబాకస్ ప్రాడిజీ పోటీలు 2025 లో 85 కేంద్రాల నుండి 3100 మంది బాల బాలికలు పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా బాల బాలికల మెదడు సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ప్రధాన ఉద్దేశంతో సిప్ అబాకస్ నిర్వహించే ఈ పోటీ మనసు,మానసిక చాతుర్యాన్ని పెంపొందించేందుకు పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. సిప్ అబాకస్ పోటీలో విద్యార్థులు అబాకస్,మానసిక అబాకస్ తదితర మాడ్యూల్స్‌లో ప్రశ్నలకు తక్కువ సమయంలో సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.ఈ సందర్భంగా జరిగిన మానవ కాలిక్యులేటర్ అనే ప్రదర్శనలో పిల్లలు 11 సెకన్లలో 100కి పైగా అంకెలను జోడించి సమాధానాలు చెప్పగలగడం విశేషం.సిప్ అబాకస్ నాగోల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ రాధిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 14 మంది పిల్లలు విద్యార్థుల పేర్లు వివరించారు,1వ బహుమతి:-శ్రీ వత్సవ్ రెడ్డి వల్లపురెడ్డి,రితిక్ బోజ్జం,కొల్లిపార పునీత్ సాయి,2వ బహుమతి:-ప్రత్యక్ష సింగ్,గట్టు సౌందర్య,గుంజి హరిక,విహాన్ బోజ్జం,3వ రన్నరప్:అడపా వినయ్, రిషిరాజ్ రాయ్, కాసుల విక్రాంత్,సవితల వీర వెంకట అభిలాష్ శర్మ,సత్యకి మొహంతి,నల్గొండ తరుణ్ సాయి విజేతలుగా నిలిచారు.టీమ్స్ సభ్యులు వారిని హృదయపూర్వకంగా అభినందించారు.ఈ సందర్భంగా చిన్నారులు జీవితంలో ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని కోరుతూ,అశీస్సులు,శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టీమ్ సభ్యులు ఆకాంక్షించారు.

# గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

కుల్కచర్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ,కుల్కచర్ల మండల పరిధిలోని, అల్లాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా, గ్రామస్తులు నీటి కొరతతో ఎంతో ఇబ్బంది పడుతున్నారు ఈ విషయం గ్రహించిన బిజెపి నాయకులు, ప్రహ్లాద్ రావు కి సమాచారం అందించడంతో వారుచేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో మాట్లాడి బోర్ సాంక్షన్ చేయించి వారి నిధులతో స్థానిక నాయకులు సందని బిచ్చన్న బోర్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా, కుల్కచర్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీ అభివృద్ధి దేహంగా ప్రజా సంక్షేమం వైపు నిరంతరం పనిచేస్తూ ప్రజా అవసరాలు తీరుస్తుందని రాబోవు కాలంలో ఏ స్థానిక ఎన్నికలు వచ్చినాప్పటికీ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆశీర్వదిస్తే గ్రామాల యొక్క అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తామని అన్నారు,ఈ సందర్భంగా సందని బిచ్చన్న మాట్లాడుతూ,నీటి కొరత ఉన్నందున ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని చలువ తీసుకొని బోరు శాంక్షన్ చేసినందుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పోమాల నరేష్, పెరుమల వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్,గాదె మల్లేష్,బీజేపీ నాయకులు వెంకటయ్య,వడ్డే మల్లేష్, ప్రశాంత్,శివ,బూత్ అధ్యక్షులు సంతోష్,గ్రామస్థులు, గ్రామ అధికారిని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అధిక ధరలకు ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాలు

## విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

ఎంఈఓ శేష గాని శ్రీనివాస్ గౌడ్ ఎన్ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఫిర్యాదు తో
స్కూల్ పుస్తక దుకాణం సీజ్ ప్రజా గొంతుక న్యూస్, (జులై 02)సూర్యాపేట ప్రతినిధి:



పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు పుస్తక మెటీరియల్ ను అధిక ధరలకు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సూర్యాపేట ఎంఈఓ శేష గాని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో ఓ ఇంట్లో టెక్నో స్కూల్ కు సంబంధించిన అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ రెండు గదుల్లో పుస్తకాలు నిల్వ ఉంచారని డీఈవో, ఎంఈఓ కు యూత్ నియోజకవర్గ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీకాంత్, ఎన్ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు చింత నవీన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు మేరకు రెండు గదుల్లో నిల్వ ఉన్న పుస్తక మెటీరియల్ ను సీజ్ చేసినట్లు బుధవారం తెలిపారు. ఎవరైనా ప్రైవేట్ పాఠశాలలు అధిక ధరలకు విక్రయిస్తే విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత డీఈవో, ఎంఈఓ లకు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ధరలకు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయమని ఇటీవల కలెక్టర్ ఆదేశించారని చెప్పారు. ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు మెరుగైన బోధనను అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రతి పాఠశాలలో ఎస్ సి ఆర్ టీ కి సంబంధించిన పుస్తకాలను బోధించే విధంగా విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ పబ్లికేషన్ పేరుతో ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడికి పాల్పడుతున్నాయని అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. వారి వెంట వావిళ్ల రమేష్ గౌడ్, కాపల మహేష్, నజీమ్, పోలోజు మహేష్, జాఫర్, కార్తీక్, వేణు, తదితరులు ఉన్నారు

# మదర్ థెరిస్సా సేవా సదనము నందు అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్/మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం వంగవీడు వాస్తవ్యులు శీలం వెంకటేశ్వర రెడ్డి కృష్ణకుమారి దంపతుల చిన్న కుమార్తె హారిక రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.హారిక రెడ్డి మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ మీరు చదువుకునే చదువు లలో మంచి ఉత్తీర్ణత సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము వెంకటేశ్వర రెడ్డి కృష్ణకుమారి హరిత రెడ్డి పుట్టినరోజును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారికి చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలుమదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము మధిర 8328226423 9550819885.

# హాలియా మున్సిపాలిటీ లో7,8,9 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూలై:02



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం క్రింద హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామంలో ఖాళీ స్థలమున్న లబ్ధిదారులకు నేడు 7, 8, 9వ వార్డుల్లో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ , మాజీ వైస్ చైర్‌పర్సన్ యొక్కసలహాదారులు పిల్లి ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ ప్రసాద్ బాబు, మాజీ కౌన్సిలర్ తక్కెళ్లపల్లి ఎల్లమ్మ సలహాదారులు తక్కెళ్లపల్లి సైదులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి చెరుపల్లి ముత్యాలు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోర్ల ఈదయ్య ,కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు నకిరేకంటి సైదులు,వార్డు ఆఫీసర్లు,స్థానిక ప్రముఖులు,పుర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా దానగళ్ళ యాదగిరి జన్మదిన వేడుకలు

మేడిపల్లి మండలం రెండు జులై 2025



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ దానగుల్ల యాదగిరి జన్మదిన వేడుకలు వారి పార్టీ ఆఫీస్ అయిన అన్నపూర్ణ కాలనీలో ఘనంగా దేవేందర్ నగర్ ఫేస్ టు రాజీవ్ నగర్ పేస్టు గౌతమ్ నగర్ అంబేద్కర్ నగర్ కాలనీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవేందర్ పేస్టు కాలనీ సీనియర్ సభ్యులు భగవంతు, కొంద శ్రీనివాస్, మల్లెపాక శంకర్ ,కోరం నాగభూషణం, మంచినీళ్ల శ్రీనివాస్ మాలెపాక శేఖర్, సీనియర్ రిపోర్టర్ బండ నరసింహ,శివ ,గోవర్ధన్, కుమారస్వామి ,హరిబాబు, మల్లయ్య ,యాదగిరి ,వీరస్వామి, రాజయ్య ,కరుణాకర్ ,అనిల్ కుమార్ నరేష్ ,భీమ్ ,రాజయ్య ,నానాజీ, కిషోర్ కుమార్ గౌడ్ సంపత్ అమరేందర్, శ్రీధర్ రహీం, మహేందర్ ,మహేష్, కుమార్, తదితరులు పాల్గొనడం జరిగినది. అనంతరం దానగల్లు యాదగిరి మాట్లాడుతూ ఇలాగే మీ దేన్ సన్నితం మీ అభిమానం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఎప్పుడూ మీకు నేను అందుబాటులో ఉంటానని నిజంగా మీరందరూ వచ్చి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు



# ఎంపి రఘునందన్ రావు ను పరమర్శించినచినుకనిశివప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మెదక్ ఎంపి రఘునందన్ రావు ని పరామర్శించిన తెలంగాణ హెూమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ సికింద్రాబాద్ లోని యశోధ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేయించుకున్న రఘునందన్ రావు ని కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారు త్వరగా కోలుకోవాలని కొన్ని హెూమియో పతి మందులు ఇవ్వడం జరిగింది. వారితో పాటు తోకల శ్రీకాంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మానవత్వంతో మట్టి రోడ్డు మరమ్మతులు చేయిస్తున్న మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల కేంద్రంలో, ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వెళ్లే దారిలో రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు, ఇట్టి విషయం గ్రహించిన కుల్కచర్ల మాజీ వార్డ్ మెంబర్ మోత్కూరు వెంకటేష్ పెర్కంపల్లి బాలయ్య ఇద్దరు కలిసి వారి ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు వెళ్లి దారిలో ప్రజలు ఇబ్బంది పడకూడదని వారి సొంత నిధులతో మట్టి వేయించి రోడ్డు సబ్ చేయించడం జరిగింది, వారితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, శ్రీనివాస్ రెడ్డి చంద్రయ్య అల్లం వెంకటేష్ చాకలి బాలరాజ్ హనుమంతు సోమ్లా మొదలగు వాళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## క్రాంతి ఐ ఏ ఎస్ నీ కలిసిన రామచంద్రాపురం కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 2,

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పని చేసి ఇప్పుడు బదిలీ అయ్యి తెలంగాణ రాష్ట్ర టూరిజం,కల్చర్ డిపార్ట్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన వల్లూరి క్రాంతి(ఐఎఎస్) ని హైదరాబాద్ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రపురం డివిజన్లో ఉన్న రాయసముద్రం చెరువు లో టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా బోటింగ్,కేబుల్ బ్రిడ్జి,స్టాచ్యూ,బోట్ క్యాంటీన్,వాటర్ఫాల్స్,డ్రోన్ షో,ఇతర ఇతర పనులు,అచ్చం దుర్గం చెరువు మాదిరిగా తీర్చిదిద్దాలి అని వినత పత్రం ఇచ్చిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .ఎండి సానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరించె విధంగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు,

## శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్న ...

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,, ప్రజా గొంతుక: హత్నూర



మండల పరిధి లోని షేర్ ఖాన్ పల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ తల్లిని బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. ఒక ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా ముందుగా ఆమె నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ తల్లిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు, రైతులకు రుణమాఫీ చేస్తానని దేవతలపై దేవుళ్లపై ప్రమాణం చేసి రైతులకు మోసం చేశారని అన్నారు, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పూర్తిగా రైతు రుణమాఫీ, బకాయి ఉన్న రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని ఆమె కోరారు,ఆమె వెంట నర్సాపూర్ పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్ ,నాయకులు సత్యం గౌడ్ ,షేక్ హుస్సేన్ , ప్రసాద్ , మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్,త దితరులు పాల్గొన్నారు



## బిఖ్యాతాండ పంచాయతీ సెక్రెటరీగా శ్రీధర్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 2:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, బిఖ్యతండా గ్రామపంచాయతీ సెక్రటరీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ రెడ్డిని శాలువాతో సత్కరించిన తాండ గిరిజన నాయకులు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి రాథోడ్ బిక్క తండా గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ నాయక్,కుల మాన్సింగ్ ఇందిరమ్మ కమిటీ సీనియర్ నాయకులు సాయిరాం,ధనవత్ రామ్ సింగ్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది.



## హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపికైన మల్దకల్ విద్యార్థి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 2( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికపాఠశాలకు చెందిన విద్యార్థి 4వ తరగతి కె.అభిరామ్ తండ్రి కుమ్మరి నరసింహులు హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం జరిగినది. ఈ సంద ర్భంగా విద్యార్థిని మరియు విద్యార్థి తల్లిదండ్రులను మండల విద్యాశా ఖాధికారి జి.సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపా ధ్యాయులు రిజ్వాన, ఉపా ధ్యాయినీ, ఉపాధ్యాయు లు సుహాసిని, బజారన్న తదితరులు పాల్గొన్నారు.



## కెవిపిఎస్ అధ్వర్యంలో మంత్రి కి వినతి.

**సమస్యల వలయంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు స్టడీ సర్కిల్స్ పునరుద్ధరించాలి.**

**(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూలై:02**



కెవిపిఎస్ అధ్వర్యంలో మంత్రి కి వినతి.సమస్యల వలయంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులుస్టడీ సర్కిల్స్ పునరుద్ధరించాలి.అట్రాసిటీ బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి.బాస్ స్కీం, పెండింగ్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలి.విజిలెన్స్, మానిటిరింగ్ కమిటీ నియమించాలి.సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ,నల్లగొండ జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల విద్యార్థుల, యువత మరియు సంక్షేమ హాస్టల్స్ యొక్క సమస్యలు జఠిలంగా ఉన్నాయని వాటన్నింటిని పరిష్కారం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి కి విజ్ఞప్తి చేశారు.బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టరేట్ లో హాజరైన ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి కెవిపిఎస్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ వంటి వాటికి వారం రోజులలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.మిగతా సమస్యలన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎస్సీ ఎస్టీ బి.సి,మైనారిటీల సంక్షేమానికి సంబంధించిన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు.బడ్జెట్ లో అంకెలలో నిధులు కేటాయింపులు జరుగుతున్నా ఆచరణలో మాత్రం మంజూరు కావడం లేదని,నల్లగొండ జిల్లాకు సంబంధించిన యువత, విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,దళిత,గిరిజన,మైనార్టీ ప్రజాసంఘాలతోను, యువతతోను,విద్యార్థులతోను ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు.నల్లగొండ జిల్లా కేంద్రంలోని బి.కే పెంటయ్య హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని,నిధులు కేటాయించి నిర్మాణాన్ని



చేపట్టాలన్నారు.నల్లగొండ జిల్లాలో అంబేద్కర్ భవన నిర్మాణాలకు స్వల్పమైన నిధులు మాత్రమే మంజూరు చేశారు.అవి చాలి చాలక గత నాలుగు ఏళ్లుగా నిర్మాణాన్ని చేపట్టడం లేదన్నారు.మంజూరైన 70 భవనాలకు ఒక్కొక్క భవనానికి కనిష్ఠంగా 20 లక్షల నిధులు కేటాయించే విధంగా చొరవ చూపాలని,అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సాంస్కృతిక ఆడిటోరియం సౌండ్ సిస్టం సరిగ్గా లేకపోవడం వలన నిరుపయోగంగా ఉన్నది.అవసరమైన నిధులు కేటాయించి తక్షణమే పూర్తిస్థాయిలోకి వినియోగంలోకి తీసుకు రావాలని కోరారు.జిల్లాలో ఎస్సీ ఎస్టీ ల పై జరుగుతున్న దాడులపై పోలీస్ శాఖా వేగవంతంగా స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద బాధితులకు వచ్చే పరిహారం నిధులు లేక పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే నిధులను విడుదలచేయయాలన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సంబంధించి పెంండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్స్ నిరాకరిస్తున్నాయని.తక్షణమే బాస్ కింద పెండింగ్ లో ఉన్న బిల్లుల అన్నింటిని మంజూరు చేయాలన్నారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న పీ వో టి లకు సంబంధించిన భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు.ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటిని నియమించుటకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రమోషన్ లలో దళిత గిరిజనులకు రిజర్వేషన్లను అమలు చేయడం లేదని,అడెక్వసీ విధానం ప్రమేషన్స్ ద్వారా అడ్డుకుంటున్నారని దీనిని తొలగించాలన్నారు.కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా దళిత గిరిజనులకు 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు గతంలో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసిన వాటిని ఎత్తివేయడం జరిగిందని పేద విద్యార్థుల ఉద్యోగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఆ స్టడీ సర్కిల్స్ ను పునరుద్ధరించాలన్నారు.వేయిల కోట్లలో పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్స్ పెండింగ్ లో ఉండడం వలన చదువు పూర్తయిన తర్వాత తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకునే విషయంలో ఇవ్వకుండా పేద విద్యార్థులను ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నాయని,.ఆ నిధులు మంజూరు చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలన్నారు.సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ,పక్కా భవనాలను నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లుల అన్నింటిని విడుదల చేయాలన్నారు.సంక్షేమ హాస్టల్స్ లో పెట్టెలు,దుప్పట్లు,ప్లేట్లు,గ్లాసులు,ఆట వస్తువులు కొంతకాలంగా ఇవ్వడం లేదని,వాటిని వెంటనే ఇప్పించే విధంగా చొరవ చూపాలని,వంట మనుషుల, స్కావెంజర్స్, కొరత తీవ్రంగా ఉన్నది అవసరమైన సిబ్బందిని తక్షణమే నియమించాలన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యొక్క ఉపకార వేతనాలను పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రెమిడాల పరుశరాములు,గాదె నరసింహ,ఒంటెపాక కృష్ణ ,బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 03 జులై 2025


# పారిశుద్ధ్య కార్మికులకు శానిటైజర్ కిట్లు పంపిణీ చేసిన,,

దౌల్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ మజార్ అలీ
ప్రజా గొంతుక: హత్నూర

మండల పరిధిలోని దౌల్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ మజార్ అలీ బుధవారం పారిశుద్ధ కార్మికులకు శానిటైజర్ కిట్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపారిశుద్ధ కార్మికులు నిరంతరం డంపింగ్ యార్డ్ చెత్తాచెదారంలో పనులు చేస్తారు కాబట్టి ప్రభుత్వం శానిటైజర్ వస్తువులుసబ్బులు,షాంపులు, బెల్లం, మరియు ఇతర సామాగ్రిని పారిశుద్ధ కార్మికులకుఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు అందజేశామని అన్నారు గ్రామంలో ఎక్కడైనా మురికి కాలువలు, శుభ్రంగా లేకపోయినా చెత్త చెదారం, ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే అలాంటి పనులు చేపడతామని ఆయన అన్నారు, గ్రామంలో ప్రజలు తమ ఇంటి చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు, వర్షాకాలం కావడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి దోమలు, అంటువ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని. ఆయన కోరారు,

# జర్నలిస్టుల ఐక్యతే బలంగా నిలవాలి

ఇళ్ల స్థలాలపై అపోహలకు తావు లేదు %-% టిడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ డివిజన్ నేతలు పత్రికా విలేఖరుల హక్కుల కోసం నిరంతర పోరాటం %-% ఈ విషయంలో సంఘాలు అంతరంగికంగా కట్టుబడి ఉండాలి షాద్‌నగర్, జూలై 2 (ప్రజా గొంతుక ప్రతినిధి):



పత్రికా విలేఖరుల సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) నిరంతరం కృషి చేస్తోందని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశంపై తప్పుడు ప్రచారాలు, అపోహలు తొలగించుకోవాలంటూ సంఘం నేతలు స్పష్టం చేశారు. స్థానికంగా విలేఖరుల మధ్య ఐక్యతకు విఘాతం కలిగించే ప్రయత్నాలను ఖండిస్తూ, ఒకటిగా నిలవాలని పిలుపునిచ్చారు.బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో టిడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ డివిజన్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నూతన డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి కె. నరేష్ విలేఖరుల సమస్యలపై వివరంగా మాట్లాడారు.ఇళ్ల స్థలాలపై తప్పుదారి పట్టే ప్రచారాలు అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్"ప్రస్తుతం ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించిందన్న ప్రచారం అసత్యం. పాత దశలో కొంతమందికి స్థలాలు ఇవ్వబడిన విషయం వాస్తవం. కానీ ఇప్పుడు జరుగుతున్నదేమీ లేదు. అసలు ప్రక్రియే మొదలుపెట్టలేదు," అని అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ స్పష్టం చేశారు.ఇళ్ల స్థలాల కోసం టిడబ్ల్యూజెఎఫ్ పోరాటం కొనసాగుతుందని, అధికారికంగా అనేకమార్లు వినతులు సమర్పించినట్లు తెలిపారు. ఈ అంశంలో మీడియా సంస్థలు అపోహలు కలిగించే రీతిలో ప్రచారం చేయవద్దని సూచించారు. ఐక్యతకు విఘాతం వద్దు ఫెడరేషన్ కార్యదర్శి కె. నరేష్ఫెడరేషన్ కార్యదర్శి కె. నరేష్ మాట్లాడుతూ, "మధ్యవర్తిత్వం పేరుతో జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు వ్యక్తిగత స్వార్థంతో సంఘాల మధ్య కలహాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా వ్యవహరించడం విలేఖరుల గౌరవాన్ని తగ్గించడమే," అన్నారు.లక్కాకుల రమేష్ కుమార్, కె. నరసింహ, అలుగొండ శ్రీనివాస్, మల్లేష్, వెంకటయ్య తదితర జిల్లా స్థాయి టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై విలేకరుల ఐక్యతపై ప్రసంగించారు.జర్నలిస్టుల రక్షణ కోసం చట్టం అవసరంఇటీవలి కాలంలో విలేఖరులపై వస్తున్న బెదిరింపులు, అనుచిత చర్యల నేపథ్యంలో జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం అవసరమని సమావేశంలో తీర్మానించారు. దీనిపై ఫెడరేషన్ రాష్ట్రస్థాయిలో ప్రభుత్వాన్ని కోరనున్నట్లు నాయకులు తెలిపారు.ఐక్యతతో ఫెడరేషన్‌ను బలోపేతం చేద్దాంఈ సందర్భంగా నూతన నాయకత్వ బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్ గౌడ్, కె. నరేష్లకు ఫెడరేషన్ సభ్యులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టిడబ్ల్యూజెఎఫ్ కార్యకర్తలు, నాయకులను అభినందించారు.పాల్గొన్నవారు ఈ సమావేశంలో వహీద్, ఆనంద్, నరేందర్, రామకృష్ణ, శ్రీనివాస్, మల్లేష్, వెంకటయ్య, ఇతర విలేఖరులు పాల్గొన్నారు.

# మహిళపై అత్యాచారం.

ప్రజా గొంతుక (పాపన్నపేట జులై 2)

ఓ మహిళపై ఓ వ్యక్తి అత్యాచారం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...మెదక్ కు చెందిన ఓ మహిళకు(28)కు ఒక కూతురు ఉంది.కాగా కొన్నేళ్లుగా తన భర్తకు దూరంగా ఉంటుంది.కొన్ని రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాలోని ఓ గ్రామంలో ఉంటున్న తన చెల్లెలి వద్దకు వెళ్లింది.మంగళవారం సాయంత్రం తిరిగి మెదక్ వచ్చేందుకు బయలు దేరగా ఆమె చెల్లెలి భర్త ఆమెను బైక్ పై ఎక్కించుకున్నాడు.మార్గమధ్యలో ఏడుపాయల అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు.ఆమె అతని నుండి తప్పించుకుని అక్కడి నుండి ఇంటికి వెళ్ళిపోయి విషయాన్ని ఇంట్లో వారికి తెలిపింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జూదం ఆడుతున్న పలువురు అరెస్టు...

ప్రజాగొంతుక (పాపన్నపేట జులై 2)

ఏడుపాయల సమీపంలో జూదం ఆడుతున్న పలువురిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు...ఏడుపాయల శివారులో ఉన్న ప్రైవేటు సత్రాల్లో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.ఈ మేరకు జూదం ఆడుతున్న కౌడిపల్లి, హత్నూర, చిలప్ చెడ్ మండలాలకు చెందిన 10మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.74,350నగదు, 9 సెల్ ఫోన్లు, 2కార్లు, 5బైక్ లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జూదం ఆడుతున్నట్లు గుర్తిస్తే వారి గురించి సమాచారం అందించాలని సూచించారు.

# ఎంపీ రఘునందన్ రావుని పరామర్శించిన మంచి గిరీష్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూలై 2:



ఇటీవలే కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని, సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మధవనేని రఘునందన్ గారిని పోతారం గ్రామానికి చెందిన మనోరాబాద్ మండల బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మంచి గిరీష్ కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. భగవంతుని దయతో త్వరగా కోలుకోవాలని ఆకాశించడం జరిగింది.




# యువత ఉపాధి రంగంలో రాణించాలి

శ్రీ మహాలక్ష్మి హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కరణం ప్రహ్లాద్ రావు. కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలంలోని రాంనగర్ గ్రామంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.శ్రీ మహాలక్ష్మి ఫస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని పోలేమోని అశోక్,నరేష్ ఆధ్వర్యంలో ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని తదనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు చలివేంద్ర మహేష్, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు కాట్రావత్ మహేష్,మండల ప్రధాన కార్యదర్శి పెరమళ్ళ వెంకటేష్, పోలేముని వెంకటయ్య,గాదె మల్లేష్,సుకుమార్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# కేజీబీవీ పాఠశాలలో అడిషనల్ కలెక్టర్ తనిఖీ

ప్రజా గొంతుక న్యూస్ నర్మట//

మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను జనగామ జిల్లా ఆడిషన్ కలెక్టర్ పర్మార్. పింకేష్ కుమార్ డీఈవో భోజన్న లతో కలిసిసందర్శించి, వంటశాల, స్టోర్ రూమ్, టాయిలెట్స్ లను రిజిస్టర్లను అటెండర్ రిజిస్టర్లను స్టాఫ్ రిజిస్టర్లను మెనూ రిజిస్టర్లను పరిశీలించి నూతన అడ్మిషన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాజి సి డి ఓ గౌసియా బేగం, ఎంపీడీవో అరవింద్ ఎంఈఓ పాల్గొన్నారు.




# హిమాయత్ సాగర్ చెరువులో సాకలి చందుకు 20 కిలోల చాపల భ్యం

వేటకు వెళ్లిన మత్స్యకారుడికి అరుదైన లాభం కష్టమే ఆయుధంగా వృద్ధిపథంలో యువకుడు రాజేంద్రనగర్, జూలై 2(ప్రజా గొంతుక)

హిమాయత్ సాగర్ చెరువులో బుధవారం అరుదైన మత్స్య వేట జరిగింది. ప్రతిరోజూ వేటకు వెళ్లే సాకలి చందు ఈసారి అదృష్టాన్ని అందిపుచ్చుకున్నాడు. ఉదయం వేటకు వెళ్లిన ఆయనకు ఏకంగా 20 కిలోల చాపలు లభించాయి. ఈ సందర్భంగా సాకలి చందు మాట్లాడుతూ %-% "ఇంతమంది వేటగాళ్లలో నాకు ఇంత చాప దొరకడం చాలా ఆనందాన్నిచ్చింది. ఇదే మా కుటుంబానికి కొంత ఊరటనిస్తోంది," అని తెలిపారు.ఈ సందర్భంగా యువ నాయకుడు బాలు ముదిరాజ్ మాట్లాడుతూ %-"చాపల వేటతో పాటు పండ్ల వ్యాపారం చేస్తూ జీవనోపాధిని కొనసాగిస్తున్న చందు, కృషితో ముందుకు సాగుతున్నాడు. ఆదివారం 20 కిలోల చాపలు దొరకడం అతనికి మానసిక ఉల్లాసాన్ని ఇచ్చింది. ఇలాంటి ఘట్టాలు అరుదుగా జరుగుతాయి. హిమాయత్ సాగర్ చెరువులో ఇంత చాప దొరకడం నిజంగా విశేషం," అని అన్నారు.ప్రతిరోజూ చెరువులో జీవనోపాధి కోసం శ్రమిస్తున్న స్థానిక మత్స్యకారులకు ఇది ఒక ఉత్సాహాన్నిచ్చే పరిణామంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.



# మున్సిపల్ కమిషనర్ ను

మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు
ప్రజా గొంతుక న్యూస్,(జులై 02):


ఇటీవల సూర్యాపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ సిహెచ్, హనుమంత రెడ్డి ని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలోని ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి పూల బొకేను అందజేసిన కాంగ్రెస్ పార్టీ 10 వ వార్డు ఇంచార్జీ చింత వెంకన్న, 12వ వార్డు కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్, నక్కల సైదులు , చింత నవీన్ ,తీగల రాములు తదితరులు ఉన్నారు.

# మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల99 వేల 500 ఆదాయం... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- 5 మండలాలో 2 కోట్ల 44 లక్షలతో 23 అభివృద్ధి పనులు- చెరువులలో మట్టి తరలింపు పై పత్రికా ప్రకటన విడుదల ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల500 ఆదాయం సంపాదించి సంబంధిత మండలాల్లో రోడ్లు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. .పెద్దపల్లి జిల్లాలోని చెరువులలో నుంచి ఇప్పటి వరకు 9 వేల 185 ట్రాక్టర్ ట్రిప్పుల మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల 500 రూపాయల ఆదాయం లభించిందని అన్నారు. పెద్దపల్లి మండలంలోని చేతికుంట చెరువు, కల్వ చెరువు ద్వారా 330 ట్రాక్టర్ ట్రిప్పులు, సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామం షాంగై కుంట ద్వారా 71 ట్రాక్టర్ ట్రిప్పులు, శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ చెరువు ద్వారా 1575 ట్రాక్టర్ ట్రిప్పులు, ఓదెల మండలం లోని కొలనూరు గ్రామంలోని అప్పమాయ చెరువు ద్వారా 2125 ట్రాక్టర్ ట్రిప్పులు, అలిమయ చెరువు ద్వారా 3713 ట్రాక్టర్ ట్రిప్పులు, పెందుర్తి గ్రామంలోని ఊర చెరువు ద్వారా 1191 ట్రాక్టర్ ట్రిప్పులు, మద్దని మండలం సూరాయిపల్లి గ్రామంలోని రెడ్డి చెరువు ద్వారా 180 ట్రాక్టర్ ట్రిప్పులు మొత్తం 9185 ట్రాక్టర్ ట్రిప్పులు మట్టి తరలించమని అన్నారు. మట్టి తరలింపు ద్వారా లభించిన ఆదాయంలో 2 కోట్ల 44 లక్షల రూపాయలతో మంథని, ఓదెల, పెద్దపల్లి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలంలో అంతర్గత సిసి రోడ్లు, ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తు పనులకు, కేజిబీవీ లో అదనపు సౌకర్యం కల్పనకు వినియోగించడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



| Sl.no. | Name of the Mandal | No. of Works given | Amounts in Lakhs | Remarks |
|---|---|---|---|---|
| 1 | Manthani | 4 | 10 | Repairs towards Schools and CC Roads |
| 2 | Odela | 8 | 70 | |
| 3 | Peddapalli | 3 | 123 | |
| 4 | Srirampur | 6 | 21 | |
| 5 | Sulthanabad | 2 | 20 | Additional Accommodation to KGBV |
| | Total | 23 | 244 | |

Two crore 44 lakhs

# ప్రజా పోరాటాల తోనే సమస్యలు పరిష్కారానికి మార్గం

భవిష్యత్తు కాలం అంతా కమ్యూనిస్టులదే గ్రామ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేయాలి జూలై 9 న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపు

ప్రజా గొంతుక జూలై 2 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి: భవిష్యత్తు కాలం అంతా కమ్యూనిస్టులదేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలియజేశారు.బుధవారం మండల కేంద్రంలోని రాయల్ పంక్షన్ హాల్ లో రెండు రోజుల పాటు జరుగుతున్న సిపిఎం రాజాకీయ శిక్షణ తరగతుల్లో పార్టీ నిర్మాణం-పని పద్దతులు అనే అంశంపై క్లాసు అన్నవరపు కనకయ్య బోదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామ స్థాయి ప్రజా పోరాటాలతో పార్టీ ని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం పరిచి ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ప్రాథమిక హక్కులపైన లౌకిక ప్రజాస్వామ్యం మీద దాడికి ప్రయత్నిస్తుందని మోడీ ప్రభుత్వం గద్దె దించే వరకు పోరుకు సిద్ధం అవ్వాలని అన్నారు.దేశంలో కులాల,మతాల మధ్య మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు,అఘాయిత్యాలను ఖండించాలని డిమాండ్ చేశారు.అడవులను ఖనిజా సంపద పేరుతో ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళ కొడుతుందని మోడీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండాకట్టాలని అన్నారు.టైగర్ జోన్ పేరుతో అదివాసీలను ఆదివాసీ గ్రామలను అడవి కి దూరం చేసే కుట్ర మానుకోకపోతే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలు పరిష్కారించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గ్రామ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.గ్రామ స్థాయిలో జరిగే పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు మండల నాయకులు వూకంటి రవికుమార్,నిమ్మల మధు,పోడియం వెంకటేశ్వర్లు,మాలోతు రావూజా,గౌరీ నాగేశ్వరరావు,పాయం అమల,సోయం కృష్ణ,అనసూర్య,గోపగాని లక్ష్మీనరసయ్య,బైరు ప్రసాద్,సోయం కృష్ణ,కోంద్రు రాఘవయ్య,చేడే పద్మావతి,శ్రీరాములు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు.

శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 2:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు లోని కస్తూరిబా గాంధీ విద్యార్థులకు సైబర్ నేరాలపై శివంపేట పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో ఎస్సై మధుకర్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఓటిపి ఫ్రాడ్ సైబర్ ఫ్రాడ్ మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.



# అనుముల గ్రామంలో పీర్ల పండగ పీర్ల కొట్టంవద్దఅగ్ని గుండం చుట్టు అలావ కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూలై:02

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల గ్రామంలో అనుముల గ్రామ ముస్లిం పెద్దలు మరియు సోదరుల విజ్ఞప్తి, మొహరం పండుగ సందర్భంగా అనుముల గ్రామంలోని పీర్ల కొట్టం వద్ద తేదీ 03.07.2025 నాడు రాత్రి 7:00 గంటలకు అగ్ని గుండం చుట్టు అలావ ఆడుట కార్యక్రమం నిర్వహించబడును .కావున అనుముల భక్త మహాశయులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని మీ యొక్క చీడ పీడలను వదిలించు కోగలరని కోరుతున్నాము

# పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం రోజున పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. ఒకసారి వాడి పారేసే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించొద్దని ప్రజలకు సూచించారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు. కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేపించారు. రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరిగింది. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వాడొద్దని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, జవాన్లు మరియు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# క్షతగాత్రులను పరామర్శించిన మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 02 (ప్రజాగొంతుక) :

పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి మదీనాగూడలోని ప్రణం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, తదితర నాయకులు పరామర్శించారు. ప్రణం ఆస్పత్రి ఎండీ డాక్టర్ గౌరవ్ ను అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. క్షతగాత్రులను పరామర్శించి, ప్రణం ఆసుపత్రి ఎండి.గౌరవ్ ను అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్‌లో సమీక్ష సభ

పార్లమెంట్ ఇంచార్జిగా చిట్టెం పర్ణిక రెడ్డి సమీక్ష
మాజీ మేయర్ రామ్మోహన్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాయకులు హాజరు
రాజేంద్రనగర్, జూలై 2 (ప్రజా గొంతుక):

చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా నియమితులైన నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ కార్యకలాపాలపై ఆయన సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బూత్ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయిలో పార్టీ శక్తిని పెంపొందించాలన్నదే సమావేశ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.పార్టీ వ్యూహాలు, భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక సూచనలు చేశారు. స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలతో నిత్యం మమేకమవుతూ ఉండాలని నేతలకు సూచించారు. సభకు పలు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు





# అంగరంగ వైభవంగా దుర్గమ్మకు పూజలు సమర్పించారు

ప్రజా గొంతుగా న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

పాడిపంటలు పశు సంపద సుసంపన్నంగా ఉండాలని రైతులందరికీ సుసంపన్నమైన పంటలు పండి గొడ్డు గోదా పశు సంపద పెరగాలని వర్షాలు బాగాపడి అధిక దిగుబడి పంటలు పండాలని గ్రామం సురక్షితంగా ఉండాలని కోరపల్లి గ్రామ కుల యాదవ కులస్తులు అందరూ కలిసి కట్టుగా బోనముతోదుర్గమ్మ గుడికి వెళ్లి పూజలు చేసి మొక్కులు సమకూర్చారు ఈ కార్యక్రమంలో కోరపల్లి యాదవ కుల సంఘం అధ్యక్షుడు బక్కతట్లశ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అంతక ముందు ఉన్న పూర్వం ఆచారాల మేరకు గ్రామస్తులు అందరూ సురక్షితంగా ఉండాలని పశుసంపదంగా పెరగాలని పాడిపంటలు సురక్షితంగా ఉండాలని పూర్వం రాణిస్తున్న ఆచారాలను అనుసరిస్తూ ప్రతి సంవత్సరం రైతులందరికీ పంటలు, సురక్షితంగా ఉండేలా దుర్గమ్మను పూజిస్తూ కళ్ళు శాకాలతో డప్పు సప్పుల్లా బోనాలతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నాము అని తెలియజేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 03 జులై 2025



# ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన జువ్వడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు బుధవారం రోజున గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంత%శీ% రాజ%శీ% , స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల బీసీ సెల్ అధ్యక్షులుముక్కెర లింబాద్రి మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్ అచ్చ లావణ్య గోపు సురేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# గూడెంలో ఒగ్గుడోలు విన్యాసాలతో ఊరేగింపు బీరన్న బోనాలు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలం గూడెం గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరన్న బోనాల పండుగ బుధవారం నిర్వహించారు. ఇంటికో బోనంతో వెళ్ళి నైవేద్యం సమర్పించారు. డిల్లెంబల్లెం సప్పుల్లతో, ఒగ్గుడోలు విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్ళారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఏటా రెండు సార్లు తొలకరి మొదలు తొలిఏకాదశికి, అనంతరం సంక్రాంతికి దర్శించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లస్వామి, కురుమ కుల పెద్దలు రాజకొమురయ్య, బీరయ్య, ఓదెలు, కుమారస్వామి, సదయ్య తదితరులు ఉన్నారు.

# మానవత్వంతో మట్టి రోడ్డుకు మరమతులు

వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోమానవత్వంతో మట్టి రోడ్డుకు మరమతులు చేస్తున్న మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్ మరియు పెర్కంపల్లి బాలయ్య ఇద్దరి ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వెళ్లే దారిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గమనించి మట్టి రోడ్డుకు మట్టితో మరమత్తులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, చెంద్రయ్య,అల్లం వెంకటేష్,చాకలి బాలురాజ్,హనుమంతు,సోమ్లా, మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది.

# అక్రమంగా భూమిని కబ్జా చేశారు



మద్దూరు మండలం // ప్రజాగొంతుక ప్రతినిది // ( ఏలూరి, బాలకృష్ణ )నా భూమిని అక్రమంగా కబ్జా చేశారని మాజీ మంత్రి నిమ్మ రాజిరెడ్డి తనయుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు,బుదవారం రోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ,సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం గాగిళ్ళాపురం గ్రామంలో 7 ఎకరాల 31 గుంటల భూమి ఉంది,అట్టి భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేశాడన్నారు,తన తండ్రి మాజీమంత్రి నిమ్మ రాజిరెడ్డికి చెందిన ఆస్తి వారసత్వంగా తనకు వచ్చిన భూమిలో గత కొన్ని సంవత్సరాల నుండి తన కౌలుదారు ఆధీనంలో ఉన్న భూమి పై కన్నేసి పలు రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో మరియు ఆ నాయకుల అండదండలతో అధికారులను కలుపుకొని వారికి అనుకూలంగా మలుపుకుని రెవెన్యూ రికార్డులను మార్పిడి చేసి తనకున్న భూమిలో నాలుగు ఎకరాల భూమిని అక్రమంగా కల్పితమైన డాక్యుమెంట్ సృష్టించి మమ్ములను మనోవేదనలకు గురి చేస్తున్నారన్నారు, మాజీ మంత్రి రాజారెడ్డి సంపాదించిన ఆస్తులకు సంబంధించి రాజారెడ్డి కి చెందిన కుటుంబ సభ్యులు క్రయవిక్రయాలు జరపకూడదని 2011 సంవత్సరం నవంబర్ నెలలోనే కోర్టు ద్వారా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయబడినట్లు వివరించారు,మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ అక్రమంగా భూమిలోనికి ప్రవేశించి ఎలాంటి ఆధారాలు లేకుండా 7 ఎకరాల 31 గుంటల భూమిని కబ్జా చేయడానికి వచ్చిమమ్ములనుభయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు,గతం లో తనకు చెందిన భూమిని అక్రమంగా భూ కబ్జా చేసుకోవడం ఏమిటి అని అడిగిన నా భార్య నిమ్మ అనిత పై దాడి చేశారన్నారు,మా భూమి కబ్జా చేసిన వారి పై వారికి సహకరిస్తున్న వారి పై ఉన్నతధికారులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

# శైలజ ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరాజ్ సంఘం సభ్యుడు పులుగుజ్జు జగదీష్ డిమాండ్.



తిరుమలాయపాలెం ప్రజా గొంతుక భారత రక్షణ శాఖ ఆర్మీలో ఉద్యోగం చేస్తున్న వ్యక్తి చేసిన నిర్వాహకం వల్ల నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాడు అనిటిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరాజ్ సంఘం సభ్యుడు పులుగుజ్జు జగదీష్ అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన పులుగుజ్జు ఉపేందర్, కవిత దంపతులకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు కలరు. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురిని మహబూబాద్ జిల్లా గార్ల మండలం ములకనూరు గ్రామానికి చెందిన ఏదుల సంపత్ తో వివాహం జరిపించారు. ఎంతో అన్యోన్యంగా ఉన్న శైలజ సంపత్ లకు ఇద్దరు కుమారులు కలరు. ఎంతో సంతోషంగా వారి జీవితం గడిచే సమయంలో పిండిప్రోలు గ్రామానికి చెందిన శైలజ క్లాస్ మెంట్ ఓ వ్యక్తి చనువుగా మాట్లాడిన శైలజ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆమెని లొంగపరచుకొని శారీరకంగా వాడుకుంటూ పచ్చని కుటుంబంలో చిచ్చు పెట్టాడని అన్నారు ఇటీవల శైలజను తీసుకొని అతను సుదీర్ఘ ప్రాంతాలను తిప్పుతూ భర్తకు పిల్లలకు కుటుంబ సభ్యులకు తీవ్ర మనోవేదనకు గురిచేశాడు. పెద్దమనుషుల సమక్షంలో పలుమార్లు బుద్ధి చెప్పించిన పట్టించుకోకుండా నిత్యం శైలజకు ఫోన్లు చేస్తూ వాట్సాప్ లో తనతో సన్నితంగా ఉన్న ఫోటోలు పంపిస్తూ కుటుంబ సభ్యులను బెదిరిస్తూ ఇబ్బంది పెడుతున్నాడు. ఇట్టి గ్రామంలో శైలజను మందలించగా సుమారు వారం రోజుల క్రితం ఎలకల పేస్టును సేవించగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న శైలజను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా పరిస్థితి విషమించటంతో మహబూబాద్ తరలించారు. మంగళవారం రాత్రి 1:30 సమయంలో శైలజ తుది శ్వాస విడిచింది. శైలజ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసి శైలజ మృతికి కారణమైన వ్యక్తిని ఆర్మీ ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తూ అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శైలజ కుమారులకు న్యాయం చేయాలని టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మత్స్యశాఖ సంఘ సభ్యుడు పులుగుజ్జు జగదీష్ డిమాండ్ చేశారు.

# ఓదెల ప్రాథమిక ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన..జిల్లా వైద్య శాఖాధికారి

## డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రాథమిక ఆస్పత్రుల ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓదెల,కొలనూరు ప్రాథమిక ఆసుపత్రులను బుధవారం డిఎంహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్లకు,సిబ్బందికి సీజన్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ అన్న ప్రసన్నకుమారి మాట్లాడుతూ,,ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య కార్య కర్త వద్ద, ఆశ వద్ద, అంగన్వాడీ కేంద్రాల వద్ద, గ్రామ పంచాయితీలలో, ఇతర కార్యాలయాలలో ఓ ఆర్ ఎస్ డిపోలను పెట్టాలి అని అన్నారు. ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్, జింక్ కార్నర్స్ ను ఏర్పాటు చేయాలి అని అన్నారు. పాఠశాలల యందు ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారు చేసే విధానం నేర్పించాలి అని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు మిల్డ్, మోడరేట్, సేవియర్ డీహైడ్రేషన్ ( నిర్జలీకరణ) గుర్తించుట నేర్పించాలి అని అన్నారు. 6 నెలల లోపు పిల్లలు అయినచో 6 సార్ల కంటే 2ఎక్కువ, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు 3 సార్ల కంటే ఎక్కువ నీళ్ల విరేచనాలు అయినచో డయేరియా అని అంగన్వాడీ టీచర్ లకు అవగాహన కల్పించాలని అన్నారు. అసాధారణ వ్యాధి లక్షణాలు ఉన్న కేసులు నమోదు అయినచో లేదా అసాధారణ సంఖ్యలో కేసులు నమోదు అయినచో జిల్లా కార్యాలయంకు తెలియ జేయాలి అని వైద్యాధికారులను ఆదేశించారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వారు నీరు, ద్రావణాలు ఎక్కువ తీసుకోవాలి అని అన్నారు. పప్పాయ పండు ద్రావణం తీసుకోవాలి అని, మెత్తటి ఆహారం తీసుకోవాలి అని, ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలి అని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యాధికారులు సమయ పాలన పాటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ వెంట ప్రాథమిక ఆసుపత్రుల వైద్యులు, డాక్టర్ షాహెబాజ్ ఖాన్ మరియు సిబ్బంది ఉన్నారు.

# మొట్టమొదటి ఇందిరా మహిళా శక్తి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 02 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల లో మహిళా సమైక్య అధ్యక్షురాలు వీణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని , కటింగ్ మెషిన్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , శేరిలింగంపల్లి యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రంను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటివంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాలు సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన గొప్ప పథకం ఇందిరా మహిళా శక్తి పథకమని అన్నారు. మహిళా సోదరిమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండ పరిష్కరిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగఢ సత్యనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, %వీణ% ఇబ్రహిం, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్, కాజా, లక్ష్మణ్, కృష్ణ యుసిడి సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు మరియు స్వయం సహాయక సంఘాల యొక్క సభ్యులు, తదితరులు

# నేడే శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు.





శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 2:మెదక్ జిల్లా.శివంపేట మండలం,గూడూరు శ్రీ గురు పీఠంలో జులై 3 గురువారం రోజు దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా అభిషేకం, అర్చన,విశేష పూజలు, పూజ అనంతరం భక్తులకు అన్నా ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మరియు ట్రస్ట్ సభ్యులు కోరుచున్నారు.